Vol/సంపుటి: 1 | No./సంచిక: 344 | పేజీలు: 6 | వెల: 2/- https://yaadharthavaadhi.in శుక్రవారం, 14 జూలై 2023
Circulated in: Hyderabad, Siddipet, Sircilla, Khammam, Karimnagar, Nizamabad, Jangaon, Warangal, Mahaboobnagar, Kurnool, Vijayawada, Rajahmundry, Vizag

తెలంగాణపై కేంద్రం వివక్ష

పాలమూరు ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతి నిరాకరణపై మంత్రి కేటీఆర్ బహిరంగ లేఖ

హైదరాబాద్ జూలై 13(యదార్థవాది): బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి ఐటీ పరిశ్రమల మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు బహిరంగ లేఖ రాశారు. రెండోదశ పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి పర్యావరణ అనుమతుల జారీ ప్రక్రియ వాయిదాపడిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో తెలంగాణ పట్ల కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వివక్ష లేఖలో ఎండగట్టడంతో పాటు అన్యాయాన్ని ప్రశ్నించారు. రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టులపై, ముఖ్యంగా పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ విషయంలో కేంద్రం చేస్తున్న అన్యాయాన్ని ప్రశ్నించారు. కరువు పీడిత ప్రాంతాలైన నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్, వికారాబాద్, నారాయణపేట, రంగారెడ్డి, నల్గొండ జిల్లాలకు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ఆశాకిరణంలాంటిదని పేర్కొన్నారు. 12.5 లక్షల ఎకరాలకుపైగా భూమికి నీటిని అందించడంతో పాటు అనేక గ్రామాలకు, హైదరాబాద్ నగరం, పరిశ్రమల తాగునీటి అవసరాలను తీర్చడం పథకం ఉద్దేశమన్నారు. ప్రాజెక్టుకు జీవితాలను మార్చే సామర్థ్యం ఉందన్నారు. గతంలో మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్గొండ జిల్లాలు నీటి కొరతతో ఇబ్బందులు పడ్డాయని తెలిపారు. నల్గొండ ఫ్లోరైడ్ సమస్యలను ఎదుర్కొందని గుర్తు చేశారు. సాగునీరు లేక మహబూబ్‌నగర్‌లో వలస వెళ్లారన్నారు. రాష్ట్రం ఏర్పాటు తర్వాత వ్యవసాయ అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం అనేక నీటి పారుదల ప్రాజెక్టులను చేపట్టిందన్నారు. పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ తెలంగాణలోని ముఖ్యమైన సాగునీటి ప్రాజెక్టుల్లో ఒకటని కేటీఆర్ పేర్కొన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని, ఎలాంటి మద్దతు, నిధులు ఇవ్వడం లేదని మండిపడ్డారు. అనుమతుల విషయంలోనూ అడ్డంకులు మిగతా 2లో..

గజ్వేల్‌లో కేసీఆర్ ఓటమి ఖాయం

80 శాతం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఓడిపోతారని సర్వేలన్నీ చెబుతున్నాయి: రేవంత్‌రెడ్డి

అందుకే సిట్టింగ్ ఎమ్మెల్యేలకు టికెట్లు ఇవ్వనంటున్నారు

తన వ్యాఖ్యలను ఎడిట్ చేసిన చిల్లర వ్యక్తి కేటీఆర్

బీఆర్ఎస్ ధర్నాలతో ప్రత్యర్థి కాంగ్రెస్సే అని తేలింది

విద్యుత్ కొనుగోళ్లల్లో వేలకోట్ల దోపిడీ

మీడియా సమావేశంలో రేవంత్‌రెడ్డి మండిపాటు

హైదరాబాద్,జూలై13(యదార్థవాది): ఉచిత విద్యుత్ పై తన వ్యాఖ్యలను పక్రీకరించారని పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి వెల్లడించారు. తాను వేర్వేరుగా మాట్లాడిన మాటలను ఎడిట్ చేసిన తప్పుదారి పట్టించారని స్పష్టం చేశారు. ఉచిత విద్యుత్‌పై ప్రభుత్వ పెద్దలతో బహిరంగచర్చకు సిద్ధమని రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. తెలంగాణలో రైతులకి ఉచిత విద్యుత్ వ్యతిరేకించినట్లుగా రేవంత్ రెడ్డి మాట్లాడారంటూ దుమారం రేగుతున్న సంగతి తెలిసిందే. దీన్ని బీఆర్ఎస్ నేతలు బాగా ప్రజల్లోకి తీసుకెళ్లి తమకు అనుకూలంగా మలచుకోవాలని చూస్తున్నారు. అయితే, తన వ్యాఖ్యలపై తెలంగాణ పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. అమెరికా నుంచి హైదరాబాద్ వచ్చిన రేవంత్ రెడ్డి గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఊళ్లో పెళ్లికి కుక్కల హడావుడిలాగా పుట్టలో పడుకున్న పాములు బయటకి వచ్చి తనను నిందిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమెరికాలో జరిగిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో కొందరు నిపుణులు తెలంగాణ ప్రభుత్వ పాలసీలపై ప్రశ్నలు వేశారని, కాంగ్రెస్ పార్టీ విధి విధానాలను తాను స్పష్టంగా వారికి వివరించినట్లుగా చెప్పారు. తాను చెప్పిన సమాధానంలో కొంత భాగాన్ని కట్ చేసి ప్రచారం చేశారని ఆరోపించారు. రాష్ట్ర ఐటీ మంత్రి కేటీఆర్ అతి తెలివి ప్రదర్శించి చిల్లర వ్యవహారం చేశారంటూ మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యుత్ కొనుగోలులో చేస్తున్న అవినీతిపై రేవంత్ రెడ్డి విలేకరుల సమావేశంలో వివరించారు. నిజానికి రైతులకు ఉచిత విద్యుత్ ను తీసుకువచ్చిందే కాంగ్రెస్ ప్రభుత్వమని ఆయన గుర్తుచేశారు. ఐఫీర్ బాగ్ కాల్పుల ఘటన జరిగి నప్పుడు కెసిఆర్ తెలుగుదేశంలోనే ఉన్నారు. ఉచిత విద్యుత్ ఇవ్వడం కుదరదు అని ఆనాడు కెసిఆర్ టిడిపి ప్రభుత్వంతో చెప్పించారని వెల్లడించారు. వైఎస్ఆర్ ముఖ్యమంత్రిగా తొలి సంతకం ఉచిత విద్యుత్ దస్త్రంపైనే పెట్టారని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సాగుకు 9 గంటల పాటు నాణ్యమైన ఉచిత విద్యుత్‌ను ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఉచిత విద్యుత్‌తో పాటు రాయితీపై ఎన్నో వ్యవసాయ పనిముట్లు ఇచ్చిందన్నారు. ఉచిత విద్యుత్ తో పాటు వేల కోట్లను ఇన్ పుట్ సబ్సిడీలుగా రైతుకు ఇచ్చిందని కాంగ్రెస్ ప్రభుత్వమని రేవంత్ తెలిపారు. రాష్ట్ర విభజన తర్వాత విద్యుత్ విషయంలో నష్టం జరగకుండా కాంగ్రెస్ అధిష్టానం జాగ్రత్తలు తీసుకుందన్నారు. వినియోగం ఆధారంగా తెలంగాణకే ఎక్కువ విద్యుత్ వచ్చేలా సోనియాగాంధీ చర్యలు తీసుకున్నారని రేవంత్ వెల్లడించారు. 40 శాతం జనాభా ఉన్న తెలంగాణకు 53శాతం విద్యుత్ కేటాయింపులు చేశారు. తెలంగాణ రైతులకు విద్యుత్ ఎంత ముఖ్యమో 20 ఏళ్ల క్రితమే కాంగ్రెస్ ఆలోచించిందన్నారు. ఉచితంగా ఇస్తున్న విద్యుత్‌పై మరోసారి మిగతా 2లో..

నేడు నింగిలోకి చంద్రయాన్ 3

న్యూఢల్లీ జూలై13(యదార్థవాది): ప్రపంచాన్ని ఆకర్షిస్తున్న చంద్రయాన్-3 ప్రయోగం నేపథ్యంలో అస్సాంలోని తేజ్‌పూర్ విశ్వవిద్యాలయంలో ఆనందోత్సాహాలు వెల్లివిరుస్తున్నాయి. అస్సాంకు మాత్రమే కాకుండా యావత్తు దేశానికి ఎంతో గర్వకారణమైన ఈ సందర్భాన్ని విద్యార్థినీ, విద్యార్థులు ఉత్సాహంగా అస్సాది స్తున్నారు. ఈ విశ్వవిద్యాలయంలో చదవిన విద్యార్థి చయన్ దత్తా భాగస్వామ్యం కూడా చంద్రయాన్-3లో ఉండటాన్ని గర్వకారణంగా భావిస్తున్నారు. అస్సామీస్ శాస్త్రవేత్త, తేజ్‌పూర్ విశ్వవిద్యాలయం విద్యార్థి చయన్ దత్తా అత్యంత ప్రతిష్ఠాత్మకమైన చంద్రయాన్-3 ప్రయోగంలో లాంచ్ కంట్రోల్ ఆపరేషన్స్‌ను పర్యవేక్షిస్తున్నారు. ఆయన ఈ విశ్వవిద్యాలయంలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ మిగతా 2లో..

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్

విద్యా వ్యవస్థను ప్రవేశపెట్టాలి

అమరావతి, జూలై13 (యదార్థవాది): అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రతి విద్యార్థికి ఉన్నత విద్య అందించాలని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వ్యవస్థను ప్రవేశపెట్టి విద్యార్థులకు అందిచ్చాలని సీఎం జగన్ సూచించారు. రొటీన్ విద్యావిధానం కాకుండా విద్యార్థుల ఆశలు, ఆశయాలకు అనుగుణంగా కరిక్యులమ్ రూపొందించాలని వీసీలకు సీఎం జగన్ సూచించారు. రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల ఉపకులపతులతో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సమీక్ష మిగతా 2లో..

రాష్ట్రంలో... గుంతలు పూడ్చలేని దుస్థితి

బిజెపి అధ్యక్షురాలిగా పురందేశ్వరికి బాధ్యతలు

పురంధేశ్వరి బాధ్యతలు రాష్ట్ర సర్కార్ తీరుపై ఘాటు విమర్శలు

విజయవాడ జూలై13(యదార్థవాది): కేంద్ర సాయంతో పథకాలు నడుస్తున్నాయే తప్ప రాష్ట్రం ఏ ఒక్క అభివృద్ధి పనికీ నిధులు వెచ్చించడం లేదని ఏపీ బీజేపీ అధ్యక్షురాలిగా బాధ్యతుల చేపట్టిన దివంగత తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి తనయ, కేంద్ర మాజీమంత్రి దగ్గుబాటి పురంధేశ్వరి విమ్మించారు. అనేక రంగాల్లో కేంద్రం నిధులు కేటాయిస్తున్నా, రాష్ట్రం మాత్రం తన వాటాను కలిపి అభివృద్ధికి సహకారం అందించడం లేదన్నారు. గురువారం ఆమె పార్టీ అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించారు. విజయవాడ నగరంలోని బీజేపీ పార్టీ కార్యాయలంలో ఆమె బీజేపీ నూతన అధ్యక్షురాలిగా ఆమె బాధ్యతలు చేపట్టారు. గురువారం ఉదయం హైదరాబాద్ నుంచి గన్నవరం ఎయిర్‌పోర్ట్ చేరుకున్న పురంధేశ్వరికి బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి, మాజీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు తదితరులు ఘన స్వాగతం పలికారు. గన్నవరం ఎయిర్‌పోర్ట్‌లో గజమాలతో బీజేపీ నేతలు స్వాగతం చెప్పారు. గన్నవరం విమానాశ్రయం నుంచి భారీ ర్యాలీతో ఏపీ బీజేపీ చీఫ్ బీజేపీ కార్యాలయానికి చేరుకున్నారు. బీజేపీ కార్యాలయం వద్ద కూడా మిగతా 2లో..

నా పెళ్ళాన్ని... ఏమన్నా పట్టించుకోను

ప్రజలను ఏమన్నా ఊరుకునేది లేదు

2



తెలంగాణ వైద్యారోగ్య శాఖ, ఆయూష్ విభాగంలో 156 వైద్యుల భర్తీకి

నోటిఫికేషన్

హైదరాబాద్, జూలై14(యదార్థవాది): తెలంగాణ వైద్యారోగ్య శాఖ, ఆయూష్ విభాగంలో 156 వైద్యుల పోస్టుల భర్తీకి మెడికల్ పోస్ట్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు నోటిఫికేషన్ విడుదల మిగతా 2లో..

కేజ్రీవాల్ ఇంటిని ముంచిన వరద

విద్యాసంస్థలకు సెలవుల ప్రకటన

రంగంలోకి దిగిన ఎన్టీఆర్ఎఫ్ బృందాలు

న్యూఢిల్లీ, జూలై13(యదార్థవాది): ప్రమాదకరస్థాయిని మించి ప్రవహిస్తున్న యమునా నది మరింతగా ఉప్పొంగింది. ఫలితంగా రోడ్లు, ఇళ్లు వరదనీటిలో చిక్కుకున్నాయి. నీటిని కిందికి విడిచిపెడుతున్నా ఎగువన కురుస్తున్న వర్షాల కారణంగా పరిస్థితిలో మార్పు రావడం లేదు. ప్రస్తుతం నది ప్రమాద స్థాయికి మూడు మీటర్ల పైన ప్రవహిస్తోంది. ఢిల్లీతోపాటు ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో మిగతా 2లో..

నలుగురు ఇండియన్ ముజాహిద్దీన్ ఉగ్రవాదులకు 10 ఏళ్ల జైలు శిక్ష

గోకుల్ చాట్ పేలుళ్ల కేసులో కోర్టు తీర్పు

హైదరాబాద్ జూలై13(యదార్థవాది): దేశవ్యాప్తంగా భారీ పేలుళ్లకు కుట్ర చేసిన నలుగురు ఇండియన్ ముజాహిద్దీన్ ఉగ్రవాదులకు శిక్ష పడింది. ఒక్కొక్కరికి పదేళ్ల మిగతా 2లో..

(మొదటిపేజీ తరువాయి)

శిక్ష వేస్తూ ఎన్ఐఏ కోర్టు తీర్పు ఇచ్చింది. వీళ్లకు లుంబినీపార్క్, గోకుల్ చాట్, దిల్‌సుఖ్‌నగర్ జంట పేలుళ్ల కేసుతో సంబంధాలు ఉన్నాయి. ఇండియన్ ముజాహిద్దీన్ ఉగ్రవాద సంస్థకు చెందిన ఒబేద్ రెహ్మాన్, ఇమ్రాన్‌ఖాన్, ధనీష్ అన్సారీ, అఫ్తాబ్ అలంను వివిధ పేలుళ్ల కేసులో దోషులుగా తేల్చిన ఎన్ఐఏ కోర్టు శిక్షలను ఖారరు చేసింది. ఒక్కొక్కరికి పదేళ్ల జైలు శిక్ష విధించింది. గతంలో వివిధ పేలుళ్ల కేసులతో సంబంధాలు ఉన్న వీళ్లు హైదరాబాద్, ఢిల్లీలో కూడా పేలుళ్లకు రెక్కీ నిర్వహించారు. దేశవ్యాప్తంగా పేలుళ్లు జరిపి భయభ్రాంతులు సృష్టించడంతోపాటు అలజడులు రేపాలని ఇండియన్ ముజాహిద్దీన్ ప్రయత్నించింది. నిషేధ జాబితాలో ఉన్న ఈ సంస్థ తరపున పని చేసే ఈ నలుగురు సానుభూతి పరులు వారికి దేశంలో పేలుళ్లకు కుట్రలో భాగమయ్యారు. హైదరాబాద్, బెంగళూరు పేలుళ్లలోనూ ఈ నలుగురిపాత్ర ఉన్నట్టు ఎన్ఐఏ రుజువు చేసింది. గోకుల్ చాట్, లుంబినీ పార్క్, దిల్‌సుఖ్‌నగర్ జంటపేలుళ్లతోనూ వీళ్లకు సంబంధాలు ఉన్నాయి. వారణాసి, ముంబై, ఫజియాబాద్, ఢిల్లీ పేలుళ్లలోనూ వీళ్ల పాత్ర ఉంది.వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో జరిగిన విధ్వంసాల్లో ఈ నలుగురి పాత్ర ఉన్నట్టు ఎన్ఐఏ కోర్టులో వాదించింది. దానికి సరిపడా ఆధారాలను కూడా కోర్టుకు సమర్పించింది.

తెలంగాణపై కేంద్రం వివక్ష

(మొదటిపేజీ తరువాయి)

సృష్టిస్తున్నారని, ప్రాజెక్టులకు జాతీయ హోదా ఇచ్చేందుకు నిరాకరిస్తున్నారన్నారు. ఇతర రాష్ట్రాల్లోకి ప్రాజెక్టులకు నిధులు, అనుమతులు, జాతీయ హోదా లభిస్తున్నాయని గుర్తు చేశారు. కర్ణాటకలోని అప్పర్ భద్ర ప్రాజెక్టుకు జాతీయ హోదాను ఇస్తూ వేగంగా అనుమతులు ఇచ్చి.. పాలమూరు రంగారెడ్డికి జాతీయ హోదా నిరాకరించడం ఎంత వరకు న్యాయమని ప్రశ్నించారు. పాలమూరు రంగారెడ్డి, నల్గొండ పచ్చబడటం కేంద్రానికి ఇష్టం లేదన్నారు.

కృష్ణా జలాల్లో వాటా తేల్చరేం..

కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్-2, నాలుగు రాష్ట్రాల మధ్య నీటి పంపిణీపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని విమర్శించారు. కృష్ణా నదిలో 500 టీఎంసీల నీటి వాటాను తెలంగాణకు రావాల్సి ఉందన్నారు. తొమ్మిదేళ్లు గడుస్తున్నా ట్రిబ్యునల్ నీటివాటాలను తేల్చలేదన్నారు. ఎన్నిసార్లు అభ్యర్థించినా కేంద్రం పట్టించుకోలేదని మండిపడ్డారు. దాంతో ప్రస్తుతం సాగునీటి ప్రాజెక్టుల నుంచి తెలంగాణ తన నీటివాటాలను ఉపయోగించుకోలేకపోతుందన్నారు. బీజేపీ నేతృత్వంలోని కేంద్రం తెలంగాణ పట్ల వ్యవహరిస్తున్న తీరు నిరాశ కలిగించిందన్నారు. రాష్ట్రం అభ్యర్థలను విస్మరిస్తున్నారని, ఇతర రాష్ట్రాల మాదిరిగా అవకాశాలు ఇవ్వడం లేదని ఆరోపించారు. కేంద్రం సహకరించకున్నా రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నిలబెట్టామని, తెలంగాణ అభివృద్ధి పట్ల మా నిబద్ధతను అడ్డుకోలేరని కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధిని అడ్డుకునే శక్తులపై రాజీలేని పోరాటం చేస్తామని, కేంద్రం అనుసరిస్తున్న అన్యాయాన్ని ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో ఖండించాలని కేటీఆర్ ప్రజలకు పిలుపునిచ్చారు.

విదేశీ పర్యటనకు కవిత

(మొదటిపేజీ తరువాయి)

ఆస్ట్రేలియా మంత్రులు, ఎంపీలు హాజరుకానున్నారు. అలాగే జులై 16న న్యూజిలాండ్‌లోని అక్లాండ్ నగరంలో జరగనున్న బోనాలు వేడుకల్లో ఎమ్మెల్సీ కవిత పాల్గొంటారు. న్యూజిలాండ్ తెలంగాణ సెంట్రల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరగనున్న ఈ బోనాల వేడుకలకు ఏర్పాట్లు చురుకుగా జరుగుతున్నాయి. అక్లాండ్‌లోని గణేష్ టెంపుల్‌లో ఉదయం 11 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని నిర్వాహకులు తెలిపారు. అలాగే అక్లాండ్‌లో ఉదయం 9 గంటలకు వివిధ రాష్ట్రాల ఎన్నారైలు ఏర్పాటు చేసిన ప్రవాస భారతీయ సమ్మేళనం లో కవిత పాల్గొంటారు. సాయంత్రం తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ న్యూజిలాండ్ ఏర్పాటు చేసిన మీట్ అండ్ గ్రీట్‌లో ఆస్ట్రేలియాలోని తెలంగాణీయులతో సమావేశం అవుతారు. ఆల్బర్ట్ వార్ మెమోరియల్ హాల్ లో ఈ సమావేశం జరగనుందని నిర్వాహకులు తెలిపారు.

ఎస్సీ కాలనీలో జగనన్న సురక్ష

యలమంచిలి జూలై 13(యదార్ధవాది): గురువారం యలమంచిలి ఎస్సీ కాలనీ మున్సిపాలిటీ సచివాలయంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో యు వి.రమణ మూర్తి రాజు పాల్గొన్నారు. అర్హులైన వారందరికీ ధ్రువీకరణ పత్రాలను ఆయన అందజేశారు.కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్, సుకుమార్ వర్మ మరియు బోధి గోవింద్ ప్రభుత్వ పట్టణ వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు గుప్తా స్థానిక కౌన్సిలర్లు అధికారులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు రక్తహీనత మాత్రలు

పాడేరు జూలై 13(యదార్థవాది): అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం కేంద్రం జి టి డబ్ల్యు ఎస్ బాయ్స్ -2 హాస్టల్ లో నిర్వహించిన మెడికల్ క్యాంపులో వెల్ఫేర్ ఆఫీసర్ హెచ్ డబ్ల్యు వేణు ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు రక్తహీనత మాత్రలు వేయించారు. చిన్న చిన్న వ్యాధుల పట్ల పరిశుభ్రంగా ఉండాలని విద్యార్థులకు వైద్య సిబ్బంది సూచించారు. సచివాలయం ఏఎన్ఎం చెల్లెమ్మ ఆశ వర్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఇంకెన్నాళ్లు డోలు మోతలు

ఏడవ రోజుకు చేరుకున్న రిలే దీక్షలు

పాయకరావుపేట జూలై 13(యదార్థ వాది): కోటవురట్ల మండలం అణుకు గిరిజన గ్రామానికి రోడ్డు వేయాలని గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఏర్పాటు చేయాలని కోరుతూ గిరిజనులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు ఏడవ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా గిరిజనులు డోలు కట్టి ఇంకెన్నాళ్లు మాకు ఈ డోలు మోతలని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ గురువారం నిరసన తెలిపారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాట్లాడుతూ వెంటనే అధికారులు స్పందించి గిరిజనులకు న్యాయం చేయాలని కోరారు.

కేసీఆర్ కి తగులుతుందని రేవంత్ రెడ్డి మాట్లాడారు. కేటీఆర్ ముందుకు కనుక వస్తే వ్యవసాయంలో ఇద్దరం కలిసి పోటీ చేస్తామని అన్నారు. తాను వ్యవసాయం తెలిసిన వాడినని.. దుక్కి దున్నిన వాడినని అన్నారు. కేటీఆర్ అమెరికాలో బాత్‌రూంలు కడిగారని, ఆ పనులు తాను చేయలేదని అన్నారు. తాను పాస్ పోర్ట్ బ్రోకర్ కొడుకుని కూడా కాదని అన్నారు. బీఆర్ఎస్‌కు కాంగ్రెస్సే ప్రత్యర్థి, ప్రతిపక్షం అని ఆ పార్టీ చేపట్టిన నిరసనలు, ధర్నాలతో తేలిపోయిందని మరోసారి రేవంత్ స్పష్టం చేశారు. ఇకపోతే 104 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేల్లో 80 శాతం ఎమ్మెల్యేలు ఓడిపోతారని సర్వే రిపోర్టులో తేలిందని రేవంత్ సంచలన విషయాన్ని బయటపెట్టారు. అంతేకాదు.. గులాబీ బాస్, సీఎం కేసీఆర్ కూడా గజ్వేల్‌లో ఓడిపోతారని సర్వేల్లో తేలిందని రేవంత్ చెప్పుకొచ్చారు. అందుకే కేసీఆర్ పక్క నియోజకవర్గాలను వెతుక్కుంటున్నారని రేవంత్ తెలిపారు. బీఆర్ఎస్‌లో ఇప్పుడున్న సిట్టింగ్‌లకే టికెట్లు ఇస్తానని కేసీఆర్ ఎందుకు చెప్పడం లేదని రేవంత్ ప్రశ్నించారు. మగాళ్లు అయితే సిట్టింగ్‌లకే ఎమ్మెల్యే టికెట్లు ఇవ్వాలని లేకుంటే మాడా అని ఒప్పుకోవాలని ఒకింత తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇదిలా ఉంటే.. ఖమ్మం సభతోనే కాంగ్రెస్ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిం చిందని రేవంత్ మరోసారి గుర్తు చేశారు. తమ ప్రత్యర్థి బీఆర్ఎస్ అని యువనేత రాహుల్ గాంధీ ప్రకటించా రన్న విషయాన్ని చెప్పుకొచ్చారు. అయితే.. ఈ సర్వే బీఆర్ఎస్ చేయించగా లీక్ అయ్యిందా లేకుంటే కాంగ్రెస్ చేయించిందా అనే తెలియట్లేదు. ప్రస్తుతం రేవంత్ చేసిన కామెంట్స్ మాత్రం అటు తెలంగాణ రాజకీయాల్లో ఇటు.. సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చనీయాంశం అయ్యాయి. మునుపటితో పోలిస్తే రాష్ట్రంలో కాంగ్రెస్ పుంజుకుందని రేవంత్ స్పష్టం చేశారు. ఇకపోతే 24 గంటల ఉచిత విద్యుత్ ఇవ్వాల్సిందేనని రేవంత్ రెడ్డి క్లారిటీ ఇచ్చుకున్నారు. 24 గంటల కరెంట్ కోసం పాదయాత్ర సమయంలో ఖమ్మంలో ధర్నా చేసినట్లు రేవంత్ చెప్పుకొచ్చారు. 'ఉచిత విద్యుత్ ముసుగులో కేసీఆర్ ప్రభుత్వం అవినీతికి పాల్పడుతోంది. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇవ్వడం లేదు. ప్రజలకు భారంగా ఉన్న కేసీఆర్ సర్కార్‌ను కచ్చితంగా రద్దు చేస్తాం. ఉచిత విద్యుత్‌పై మా ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రభుత్వానికి సవాలు విసిరారు.. ఈరోజు ఆ విషయాన్ని నిరూపించి చూపించారు కూడా. అదే విధంగా.. జీవన్ రెడ్డి, కోమటిరెడ్డి విసిరిన సవాలు స్వీకరించే దమ్ము మంత్రులు దగ్గరుండాలి.. ఎప్పుడు రమ్మంటారు..?. మా సవాలును కేటీఆర్ స్వీకరిస్తారా? హరీష్ స్వీకరిస్తారా?. కేసీఆర్ అవినీతికి కాళేశ్వరం బలైంది. ధర్మపురి అరవింద్ ఏ పార్టీలో ఉన్నాడో ఆయనకే తెలియదు. ధర్మపురి అరవింద్‌ని కూడా సీరియస్‌గా తీసుకుంటారా?. 24 గంటల ఉచిత కరెంట్ కాంగ్రెస్ పేటెంట్.. ఇచ్చిన ప్రతి మాట నిలబెట్టుకుంటాం. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి ఒకటో తారీఖున జీతం ఇస్తాం. ప్రభుత్వం మూడు పంటలు ఇవ్వలేదు.. మూడు గింజలు కొనలేదు. నీచుడు అనే పదానికి నిలువుటద్దం కేసీఆర్.. విద్యుత్ అంశంపై 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నారో లేదో కిషన్ రెడ్డి, లక్ష్మన్ ఎందుకు మాట్లాడటం లేదని నిలదీసారు. సన్నాసి పాల్పడుతున్న దోపిడీ ఆపితే మేం అనుకున్న అన్ని పాలసీలు అమలు చేయొచ్చు. రైతు డిక్లరేషన్‌లో పేర్కొన్న అన్ని అంశాలను అమలు చేస్తాం' అని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.

కేజ్రీవాల్ ఇంటిని ముంచిన వరద

(మొదటిపేజీ తరువాయి)

యమునా నది హోగ్రరూపం దాల్చింది. వరద నీరు పోటెత్తడంతో ఆల్‌టైం రికార్డ్‌స్థాయికి చేరుకుంది. గురువారం ఉదయం ఏడు గంటలకు హర్యానాలోని హత్నికుండ్ బ్యారేజీలో యమున నది 208.46 మీటర్ల స్థాయికి చేరుకుంది. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ నివాసం, ఢిల్లీ అసెంబ్లీ సమీపానికి వరదనీరు చేరుకుంది. అలాగే, సివిల్ లైన్స్ ప్రాంతంలోని రింగ్‌రోడ్డు మునిగిపోయింది. నీటి స్థాయులు పెరుగుతుండడంతో వజీరాబాద్ లోని వాటర్ ట్రీట్‌మెంట ప్లాంటును మూసివేశారు. ఢిల్లీలోని ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలను మూసివేస్తున్నట్టు సిఎం కేజ్రీవాల్ ప్రకటించారు. వరద ప్రాంతాలను ప్రజలు వీలైనంత త్వరగా విడిచి వెళ్లాలని అభ్యర్థించారు. సహాయ కార్యక్రమాల్లో ఉన్న సిబ్బంది, అధికారులకు సహకరించాలని ఆదేశించారు. యమునా నది రికార్డు స్థాయిలో ప్రవహిస్తున్న కారణంగా.. ఢిల్లీలోని వజీరాబాద్ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్‌ను మూసివేశారు. యమునా నదిలో నీటి స్థాయి పెరగడంతో ఆ ప్లాంట్ ను బంద్ చేశారు. సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఆ ప్లాంట్ ను సందర్శించి పరిస్తితిని అంచనా వేశారు. తొలిసారి యమునా నదిలో ఈ స్థాయిలో నీరు వచ్చినట్లు సీఎం కేజీ తెలిపారు. పంపులు, మెషీన్లలోకి నీరు ప్రవేశించడం వల్ల మూడు వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్లను మూసి వేసినట్లు ఆయన వెల్లడించారు. దీని కారణంగా ఢిల్లీలో సుమారు 25 శాతం నీటి సరఫరా తగ్గిపోతుందని ఆయన తెలిపారు. బోర్లను కూడా మూసివేసినట్లు ఆయన చెప్పారు. ఒకటి లేదా రెండు రోజుల పాటు ఢిల్లీలో నీటి కొరత ఏర్పడే అవకాశం ఉన్నట్లు ఆయన తెలిపారు. శుక్రవారం సాయంత్రం తర్వాత మళ్లీ నీటి సరఫరా పునరుద్ధరణ జరిగే అవకాశాలు ఉన్నట్లు సీఎం కేజీ వెల్లడించారు. కేంద్ర జల సంఘం ప్రకారం ఇవాళ సాయంత్రం 4 గంటల వరకు యమునా నది ప్రవాహం హెచ్చ స్థాయికి చేరుకుంటుందని, ఆ తర్వాత నీటి మట్టం తగ్గడం ప్రారంభం అవుతుందని సీఎం తెలిపారు. రాజ్‌ఘాట్ నుంచి సెక్రటేరియేట్‌కు వెళ్తున్న రోడ్డు జలమయం అయ్యింది. యమునా బ్యాంక్ మెట్రో స్టేషన్‌ను క్లోజ్ చేశారు. యమునా నది ఈ స్థాయిలో ప్రవహించడం చరిత్రలో ఇదే తొలిసారి. 1978లో నీటి మట్టం 207.49 మీటర్లకు చేరడంతో ఢిల్లీని భారీ వరదలు ముంచెత్తాయి. ఇప్పుడు ఆ రికార్డును కూడా దాటడంతో అటు అధికారులు, ఇటు ప్రజలు తీవ్ర భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఢిల్లీలోని పాత రైల్వే వంతెనే వద్ద యమునా నది నీటి మట్టం ప్రమాదకర స్థాయికి చేరింది. యమునా ఉప్పొంగడంతో సమీప ప్రాంతాలు పూర్తిగా జలమయ మయ్యాయి. ప్రధాన రహదారులన్నీ నదులను తలపిస్తున్నాయి. లోతట్టు ప్రాంతాల ఇళ్లలోని నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సివిల్ లైన్స్ ప్రాంతంలో రింగ్ రోడ్డు పూర్తిగా నీటమునిగింది. కశ్మీరీ గేట్ -మంజు కా తిలాని కలిపే ప్రాంతంలో భారీగా వరద చేరి వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఈ ప్రాంతం ఢిల్లీ అరవింద్ కేజ్రీవాల్ , ఢిల్లీ అసెంబ్లీకి కేవలం 500 మీటర్ల దూరంలో మాత్రమే ఉంది. మరోవైపు భారీ వర్షాలకు తోడు వరద ముప్పు పొంచి ఉండటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ఇప్పటికే సహాయక చర్యల నిమిత్తం 12 ఎన్డీఆర్ఎఫ్ బృందాలను రంగంలోకి దింపారు. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు సెలవు ప్రకటించారు.

నేడు నింగిలోకి చంద్రయాన్ 3

(మొదటిపేజీ తరువాయి)

ఇంజినీరింగ్ విద్యార్థి. ఆయన ప్రస్తుతం డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్పేస్, యూఆర్ రావు శాటిలైట్ సెంటర్‌లో సైంటిస్ట్/ఇంజినీర్-జీగా పని చేస్తున్నారు. ఆయన చంద్రయాన్-3, ల్యాండర్, డేటా హ్యాండ్లింగ్ అండ్ స్టోరేజ్, ఆన్‌బోర్డ్ కమాండ్ టెలిమెట్రీకి నేతృత్వం వహిస్తున్నారు. కమాండ్ అండ్ డేటా హ్యాండ్లింగ్ సబ్ సిస్టమ్ ఈ ఆర్బిటర్‌కు బ్రెయిన్స్‌గా పని చేస్తుంది. వ్యోమనౌక కార్యకలాపాలన్నిటినీ ఇది నియంత్రిస్తుంది. చంద్రయాన్-3 ప్రయోగం ఆంధ్ర ప్రదేశ్‌లోని శ్రీహరి కోట నుంచి శుక్రవారం జరుగుతుంది. దత్తా మాట్లాడుతూ, ఈ బాధ్యతను తనకు అప్పగించడం తనకు లభించిన గొప్ప గౌరవమని తెలిపారు. ఈ మిషన్ మన దేశానికి, ప్రపంచ శాస్త్ర సమాజానికి గొప్ప మైలురాయిగా నిలుస్తుందన్నారు. తేజ్‌పూర్ విశ్వవిద్యాలయం ఉప కులపతి ప్రొఫెసర్ శంభు నాథ్ మాట్లాడుతూ, చంద్రయాన్-3 బృందాన్ని అభినందించారు. రోదసి అన్వేషణకు భారత దేశం కట్టుబడి, నిబద్ధతతో పని చేస్తోందని ఈ కీలక పరిణామం స్పష్టం చేస్తోందన్నారు.

శ్రీవారిని దర్శించుకున్న ఇస్రో బృందం
చంద్రయాన్ విజయవంతం కోసం ప్రార్థన

చంద్రయాన్-3 మిషన్‌ను శుక్రవారం ఇస్రో చేపట్టనున్నది. మధ్యాహ్నం 2.35 నిమిషాలకు రాకెట్ ద్వారా చంద్రయాన్-3ను ప్రయోగించనున్నారు. ప్రయోగం సక్సెస్ కావాలని కోరుతూ గురువారం ఉదయం ఇస్రో చీఫ్ ఎస్. సోమనాథ్.. తిరుమల శ్రీవారి ఆశీస్సులు తీసుకున్నారు. ఆగస్టు 23వ తేదీన చంద్రయాన్-3 రోవర్.. చంద్రుడిపై దిగుతుందని ఆయన తెలిపారు. ఇస్రో శాస్త్రవేత్తల బృందం తిరుమల వేంకటేశ్వరుడి దర్శనం చేసుకున్నారు. చంద్రయాణ్-3 ప్రతిమతో శాస్త్రవేత్తలు ఆలయాన్ని విజిట్ చేశారు. నేషనల్ అట్మాస్పియరిక్ రీసర్చ్ ల్యాబరేటరీ డైరెక్టర్ అమిత్ కుమార్ పత్రా, చంద్రయాన్-3 ప్రాజెక్టు డైరెక్టర్ వీరాముత్తు వేల్, అసోసియేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కల్పనా కాళహస్తితో పాటు ఇతర శాస్త్రవేత్తలు కూడా శ్రీవారి దర్శనం చేసుకున్నారు. చంద్రుడి అధ్యయనం కోసం ఇస్రో ఈ మిషన్ చేపడుతున్న విషయం తెలిసిందే. అయితే చంద్రుడిపై స్పేస్‌క్రాఫ్ట్‌ను దించబోతున్న నాలుగవ దేశంగా ఇండియా రికార్డు క్రియేట్ చేయనున్నది.

నా పెళ్ళాన్ని... ఏమన్నా పట్టించుకోను

ప్రజలను ఏమన్నా ఊరుకునేది లేదు

భీమవరం జూలై 13(యదార్థవాది): అదేపనిగా తననను, తన పెళ్లి వ్యవహారన్ని విమర్శిస్తున్నా సహిస్తున్నా..కానీ ప్రజల విషయంలో మాత్రం చూస్తూ ఊరుకునేది లేదని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ హెచ్చరించారు. తాడేపల్లిగూడెం జనసేన వీరమహిళలు, నాయకుల సమావేశంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కొంత ఉద్వేగానికి గురయ్యారు. జగన్ పదే పదే పెళ్లాం పెళ్లాం అంటుంటే.. ఆ భాష చూస్తుంటే చిరాకేస్తుందన్నారు. నా పెళ్లాన్ని అంటే పట్టించుకోను.. నా వివాహాలకు సంబంధించి విడాకులు తీసుకున్నా.. జగన్ మాత్రం నా పెళ్లిళ్లు పట్టుకుని అక్కడే ఉన్నాడంటూ భావోద్వేగానికి లోనయ్యారు. ప్రసంగంలో జగ్గూభాయ్ అంటూ సీయం జగన్‌పై జనసేనాని సెటైర్లు విసిరారు. ప్రసంగం ఆద్యాంతం సీయం జగన్‌ను జగ్గూభాయ్ అంటూనూ సంబోధించారు. నన్ను అన్నా.. నా కుటుంబాన్ని అన్నా నాకు కోపం రాదు.. ప్రజలను అంటే మాత్రం నాకు కోపం వస్తుంది. జనసేన కార్యకర్తను ఒక మహిళా సీఐ చెంప చెళ్లుమనిపించడం చాలా బాధేసింది. జగన్ సోదరి పార్టీ పెట్టారు.. ఇప్పుడు కాంగ్రెస్ లో కలిపేస్తున్నారని అంటున్నారు. మీరు అలా చేస్తారా అని నన్ను అడిగారు. పార్టీని నడపడం చాలా కష్టం.. వేల కోట్లు ఉంటే చాలదు. సైద్ధాంతిక బలం, పోరాటపటిమ, రాజ్యాంగంపై అవగాహన ఉంటేనే పార్టీని నడపగలం. అత్యవసరంగా అధికారంలోకి రావాలని నేను అనుకోవడం లేదు. అలా అనుకుంటే కాంగ్రెస్‌లోకి వెళ్లి ఏదో పదవి తెచ్చుకునే వాడిని. జగ్గుభాయ్‌ను ఇంటికి పంపే రోజు వచ్చింది. విప్లవకారుడు రాజకీయ నాయకుడు అయితే ఎలా ఉంటుందో చూపిస్తా. కొందరు వాలంటీర్లు నా దిష్టిబొమ్మలను చెప్పులతో కొట్టి, దగ్ధం చేస్తుంటే.. అటువంటి వాటిని అసలు పట్టించుకోను. వైఎస్సార్‌ను అందరూ దేవుడంటారు.. ఆయన దేవుడు అయితే అంతమంది ఐఏఎస్‌లు జైలుకు ఎందుకెళ్ళారు. ఆయన అవినీతి చెయ్యబట్టే కదా.. ప్రభుత్వం మారితే కొందరు వాలంటీర్లు ఆ విధంగానే ఇరుక్కుంటారు' అంటూ సీఎం జగన్‌పై పవన్ కళ్యాణ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

రాష్ట్రంలో... గుంతలు పూడ్చలేని దుస్థితి

(మొదటిపేజీ తరువాయి)

బాణాసంచాతో పురంధేశ్వరికి బీజేపీ నేతలు స్వాగతం పలికారు. అనంతరం ఏపీ బీజేపీ అధ్యక్షురాలిగా పురంధేశ్వరి సంతకం చేసి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం పురంధేశ్వరికి బీజేపీ నేతలు శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. ఈ సందర్భంగా పురంధేశ్వరి మీడియాతో మాట్లాడుతూ.. తనను రాష్ట్ర అధ్యక్షురాలిగా నియమించిన అధిష్టానానికి ధన్యవాదాలు తెలియజేశారు. బీజేపీ.. అభివృద్ధికి పెద్దపీట వేసే పార్టీ అని.. అవినీతిని వ్యతిరేకించే పార్టీ అని అన్నారు. ఏపీలో బీజేపీ అన్ని విధాలా సహకారం అందించిందని చెప్పుకొచ్చారు. బీజేపీ అందించిన సహకారం ఎలాంటిదో చూడాలన్నారు. ఏపీలో రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా ఉందన్నారు. కేంద్రం చలవతోనే రాష్ట్రంలో జాతీయ రహదారులు అభివృద్ధి చెందాయన్నారు.జగన్ సర్కార్‌పై పురంధేశ్వరి మండిపడ్డారు. జాతీయ రహదారులు 8623 కిలో మీటర్ల నిర్మాణాలకు రూ.1 లక్షా 15 వేల కోట్లు కేంద్రం కేటాయించిందని అన్నారు. కేంద్రం ఇచ్చిన నిధులు తప్ప రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడ రహదారులు వేసిందో సమాధానం చెప్పాలన్నారు. రాష్ట్రంలో ఉన్న రోడ్ల పరిస్థితి ప్రజలందరికీ తెలుసన్నారు. ఏపీ డివిజన్ యాక్ట్ ప్రకారం రెండేళ్లలోనే జాతీయ విద్యా సంస్థ లన్నీ కేంద్రం ఏపీలో నిర్మించిందన్నారు. ఎయిర్ పోర్టుల విస్తరణను కేంద్ర ప్రభుత్వ సహకారం తోనే ఏపీలో అభివృద్ధి జరిగిందన్నారు. విజయవాడ ఎయిర్‌పోర్టు విస్తరణ, పలు ఎయిర్‌పోర్టుల నిర్మాణానికి అనుమతి ఇచ్చినట్లు

తెలిపారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం కృషి చేయడం లేదని విమర్శించారు. రాష్ట్రానికి పెట్టుబడులు రావడం లేదని.. ఉన్నవి తరలిపోతున్నాయని పురంధేశ్వరి వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలోని నిమ్స్‌ను పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఎన్ఆర్‌జీపీ కింద 2022 - 23 వరకు 8 వేలకు కోట్లకు పైగా వచ్చాయన్నారు. రాష్ట్రంలో 90 లక్షల మందికి ఉచిత బియ్యం అందుతోందన్నారు. ఈ ఏడాది బియ్యం ద్వారా 10 వేల కోట్లకు పైగా రాష్ట్రానికి అందిందని తెలిపారు. సీఎం జగన్ ఎన్నికల ముందు ప్రతీ రైతుకు రూ.12 వేలు ఇస్తామన్నారని.. దానిపై సీఎం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్రం ఇస్తున్న రూ.6 వేలు ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. రైతులను సీఎం మోసం చేయడం కాదా అంటూ మండిపడ్డారు. రైల్వేలో 72 స్టేషన్‌ల అభివృద్ధికి కేంద్రమే సహాయ సహకారాలు అందించిందన్నారు. ఏపీ ప్రభుత్వం సహకరిస్తే అన్ని అభివృద్ధి చెందుతాయని... లేకుంటే పెండింగ్‌లో ఉన్నవి పెండింగ్‌లోనే ఉండిపోతాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది రూ.46,836 కోట్లు గ్రాంట్లు ద్వారా రాష్ట్రానికి అందిస్తుందన్నారు. గ్రామాల అభివృద్ధికి కేంద్రం నెరుగా సర్పంచ్‌ల అకౌంట్‌లలోకి నిధులు విడుదల చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం ఏ విధంగా పక్కదారి పట్టించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలవరంపై కేంద్రం ఎక్కడా జాప్యం చేయలేదని స్పష్టం చేశారు. ఇటీవల రూ.12 వేల కోట్లు పోలవరంకి కేంద్రం ఇచ్చిందన్నారు. పోలవరం మీరు కట్టకుంటే కేంద్రానికి అప్పచెప్పాలన్నారు. పోలవరం విషయంలో కేంద్రం ఎప్పుడూ వెనకడుగు వేయలేదని చెప్పుకొచ్చారు. చిన్నచిన్న కాంట్రాక్టర్లకు ఇప్పటిదాకా బిల్లులు చెల్లించలేదని మండిపడ్డారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉన్నాయా అంటూ ప్రశ్నించారు. మహిళలకు రక్షణ కల్పించలేని పరిస్థితుల్లో ఏపీ ప్రభుత్వం ఉందన్నారు. మహిళలు మొబైల్ ఊపడానికే తప్ప దిశా ఎందుకు పనికిరావడం లేదని విమర్శించారు. విశాఖలో ఎంపీ కుటుంబానికే రక్షణ లేదన్నారు. నాసిరకం మద్యాన్ని విక్రయిస్తూ ప్రజల ప్రాణాలను హరిస్తోందని మండిపడ్డారు. నాణ్యత లేని బ్రాండ్లను విక్రయిస్తున్న సొమ్ము తాడేపల్లి ప్యాలెస్‌కు వెళ్లడం లేదా అంటూ నిలదీశారు. మద్యం బ్రాండ్ల ద్వారా 20 శాతం ఓనర్‌కు వెళితే 80 శాతం ప్రభుత్వానికి వస్తుందరి.. అందులో 25 శాతం బిల్లులే లేవని అన్నారు. ఇసుక లోడ్ కొనాలంటే రూ.40 వేలని.. ఇసుక ద్వారా జరుగుతున్న అవినీతిని ఒక సంస్థకు కేటాయిస్తూ దోచుకున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలోఇసుక మాఫియా నడుస్తోందన్నారు.

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్

(మొదటిపేజీ తరువాయి)

చేపట్టారు. రొటీన్ విద్యావిధానం కాకుండా విద్యార్థుల ఆశలు, ఆశయాలకు అనుగుణం గా కరిక్యులమ్ రూపొందించాలన్నారు. వీసీలు నాలుగు గ్రూపులుగా విడిపోయి నాలుగు టాపిక్‌లపై చర్చించాలని సీఎం ఆదేశించారు. చర్చించిన అంశాలు సిఫార్సులపై తనకు నివేదిక ఇవ్వాలన్నారు. విద్యారంగంలో ఇప్పుడు జరుగుతున్న మార్పులను గమనిస్తే.. మనం ఒక స్థాయిలో ఉంటే... లక్ష్యం ఇంకో స్థాయిలో ఉంది. ఈ గ్యాప్‌ను పూడ్చాలంటే.. ఏం చేయాలన్నదానిపై ఆలోచనలు చేయాలన్నారు. ఇప్పుడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రూపంలో నాలుగో విప్లవం దిశగా అడుగులు వేస్తున్నామని, రాబోయే రోజుల్లో విద్యావిధానాన్ని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పూర్తిగా మార్చబోతోందన్నారు. ఈ అడుగులో మనం వెనుకబడితే.. కేవలం అనుసరించే వాళ్లగానే మనం మిగులుతాం. సరైన సమయంలో తగిన విధంగా అడుగులు వేయగలిగితే... మనం ఈరంగాల్లో నాయకులం అవుతాం అని సూచించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో మనం క్రియేటర్లుగా మారడం అన్నది చాలా ముఖ్యమని అన్నారు. మనదేశంలో కాని, మన రాష్ట్రంలోకాని సుమారు 70శాతం మంది పనిచేసే వయస్సులో ఉన్నారు. వీరికి సరైన నాలెడ్జ్, స్కిల్స్ ఇవ్వలేకపోతే మనం ప్రపంచానికి మార్గనిర్దేశకులుగా ఉండలేమన్నారు. మెడిసిన్‌లో చికిత్సకు సంబంధించిన జ్ఞానం ఇవ్వడమేకాదు, టెక్నాలజీని ఎలా వాడుకోవాలన్న దానిపై పాఠ్యప్రణాళికలో మార్పులు తీసుకురావాలి. ప్రపంచవ్యాప్తంగా ఎమర్జింగ్ టెక్నాలజీని అవగాహన చేసుకోవాలి. దాన్ని కరిక్యులమ్‌లో ఇంటిగ్రేట్ చేసుకోవాలి. దాన్ని వినయోగించుకోవడం, ఆ రంగాల్లో బోధనను మెరుగుపరచడం చేయాలని సిఎం జగన్ వివరించారు. దీనిపై మరిన్ని సాలోచనలు చేయడానికి నాలుగైదు యూనివర్సిటీలతో వర్కింగ్ గ్రూపులను ఏర్పాటు చేయాలి. మెడికల్, ఇంజనీరింగ్‌తో పాటు ఇతర ఫ్యాకల్టీలు కూడా గ్రూపులుగా ఏర్పాటు చేసుకుని అత్యుత్తమ పాఠ్యప్రణాళిక, అత్యుత్తమ బోధనా పద్ధతులను ఖరారు చేయాలి. మన కలను సాకారం చేసుకోవాలన్నారు. మా ఆలోచనలతో సీఎంకు నివేదిక అందిస్తాం అని విసిలు వివరించారు. . గడచిన నాలుగేళ్లుగా యూనివర్సిటీ ల్లో ఎక్కడా రాజకీయాలు ఏవీ లేవు. రాష్ట్రంలో విద్యావిధానం నాణ్యంగా, ఆదర్శంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. గురుకుల వ్యవస్థ నుంచి శిశ్యకుల వ్యవస్థ తీసుకురావాలని సీఎం అన్నారు. సిలబస్‌లో మార్పులు జరిగే అవకాశం ఉంది. విద్యార్థికి ఏ కోర్సు కావాలంటే వాటిని అమలు పరచాల్సిన అవసరం ఉంది. పలు యూనివర్సిటీల్లో వేర్వేరు సిలబస్ లేకుండా సారుప్యత ఉండేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. యూనివర్సిటీలో బ్జడెట్ ఇబ్బందులు ఏవీ లేవు.' అని ఏపీ స్టేట్ హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ ఛైర్మన్ కె. హేమచంద్రారెడ్డి అన్నారు. ఆర్టిఫిషియల్

ఇంటెలిజెన్స్‌పై సీఎం మాకు దిశానిర్దేశం చేశారు. అంతర్జాతీయంగా పరీక్షా విధానం వేరుగా ఉంటుందని తెలిపారు. ఓపెన్ బుక్ విధానంలో పరీక్షా విధానం అమలును పరిశీలించాలని సీఎం ఆదేశించారు. అంతర్జాతీయ స్థాయిలో అమలవుతోన్న ఓపెన్ బుక్ పరీక్షా విధానం అమలు చేయాలని సీఎం కోరారు. రానున్న 5 ఏళ్లలో లీడ్ రోల్ విధానం అమలు చేసేలా నూతన విద్యా విధానం అమలు చేయాలని సీఎం అన్నారని ఆంధ్రా యూనివర్సిటీ వీసీ ప్రసాదరెడ్డి తెలిపారు. వ్యవసాయ రంగంలో అభివృద్ధి జరగాలని సీఎం ఆదేశించారు. వ్యవసాయ విశ్వ విద్యాలయం విద్యావ్యవస్థలో మార్పు జరగాలని సీఎం ఆదేశించారు. లోయర్, హయ్యర్ ఎడ్యుకేషన్‌లో టెక్నాలజీ వినియోగించి మార్పులు తీసుకురావాలని సీఎం ఆదేశించారు.' అని ఎన్జీరంగా విశ్వవిద్యాలయం వీసీ విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో విద్యా సంస్థలతో ఎంవోయూలు పెంచుకోవాలని సీఎం ఆదేశించారు. అంతర్జాతీయ స్థాయిలో మెరుగైన విద్యావిధానం తీసుకురావాలని సీఎం సూచించారు.'అని పద్మావతి విశ్వ విద్యాలయం వీసీ ప్రొఫెసర్ భారతి పేర్కొన్నారు. వైద్య విద్యలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా మెరుగైన ఫలితాలుంటాయి. పేషంట్లకు అధునాతన పద్ధతుల్లో మెరుగైన వైద్యం అందించేలా మెడికల్ విద్యార్థులకు విద్యా బోధన అందించాలని సీఎం ఆదేశించారు.' అని వైఎస్ఆర్ యూనివర్సిటీ వీసీ బాబ్జి చెప్పారు. మన విద్యార్థులు క్రియేటర్లుగా ఉండాలి కానీ ఫాలోవర్లుగా ఉండకూడదని సీఎం ఆదేశించారు. ఉన్నత విద్యలో నాలెడ్జ్ క్రియేటర్లుగా ఉండాలని సీఎం సూచించారు. రానున్న రోజుల్లో సిలబస్, పరీక్షా విధానం సమూలంగా మార్చే అవకాశం ఉంది.' అని జేఎన్‌టీయూ వీసీ ప్రసాదరాజు తెలిపారు.

ఆదిలాబాద్, జూలై 13 (యదార్థవాది): బీఆర్ఎస్ పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ ఆదేశానుసారం రేవంత్ రెడ్డి రైతుల పట్ల చేసిన విష పూరిత మాటలపై తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మూడు రోజుల పాటు జరుగుతున్న నిరసన కార్యక్రమంలో భాగంగా గురువారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్నతో కలిసి పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధించిన ముఖ్య ఉద్దేశ్యం తెలంగాణ రైతు బాగుపడలి, రైతు ఆత్మహత్యలు తగ్గాలి అన్న ఉద్దేశ్యంతో కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష ద్వారా సాధించిన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని రేవంత్ రెడ్డి మాటలు అదుపులో పెట్టుకోవాలని లేకపోతే నాలుక కోసేస్తామని ఆదిలాబాద్ నిరసన వేదికగా హెచ్చరించారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ రైతుల రాబందు పార్టీ అని తెలిపారు. అనంతరం ఎన్టీఆర్ చౌక్ లో ఎమ్మెల్యే జోగు రామన్నతో కలిసి రేవంత్ రెడ్డి కటౌట్ ను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డీసీసీబీ చైర్మన్ అడ్డి బోజారెడ్డి రైతు బంధు అధ్యక్షులు రొకండ్ల రమేష్,బోథ్ నియోజకవర్గ అధికార ప్రతినిధి మొట్టే కిరణ్ కుమార్ బోథ్ నియోజకవర్గంలోని ఆయా మండల కన్వీనర్లు మార్కెట్ కమిటీ చైర్మన్, పీఏసీఎస్ చైర్మన్లు, నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి సాయం

మౌలాలి, జూలై 13 (యదార్థవాది): మీర్ పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ ఓల్డ్ మీర్ పేట్ శాంతినగర్‌కి చెందిన ఉదయ్ కుమార్ బ్రెయిన్ స్ట్రోక్‌తో మరణించడంతో బిఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు బిఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి గుమ్మడి జంపాల్ రెడ్డి మృతుని సోదరుడు క్రాంతి కుమార్ కి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా బండారి లక్ష్మారెడ్డి అనేక సేవా,సామజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేశ్,రాజు,శ్యాం,కుందన్, దయానంద్, మన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ జిమ్ పనులకు శంకుస్థాపన

కార్పొరేటర్ సింధు రెడ్డి

భారతి నగర్, జూలై 13 (యదార్థవాది): భారతి నగర్ డివిజన్ పరిధిలోని గురువారం అన్నమయ్య కాలనీలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ సింధు ఆదర్శ రెడ్డి.సుమారు 26 లక్షల తో సి.సి రోడ్డు పనులకు 12 లక్షలతో ఓపెన్ జిమ్‌ను శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ కేవలం మార్నింగ్ వాక్‌కు మాత్రమే కాకుండా ఓపెన్ జిమ్‌ల ఏర్పాటువల్ల వాకింగ్‌తో పాటు వ్యాయామంవైపు కూడా ఇకమీదట దృష్టి సారించాలని అని అన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, రోగం వచ్చిన తర్వాత కంటే రోగం రాకుండా చూసుకోవడమే ఉత్తమమార్గమన్నారు. దాని కోసం వ్యాయామం చేయడం ఉత్తమ మార్గమని సూచించారు.అనంతరం హరిత హారం లో భాగంగా మొక్కలు నాటారు. డివిజన్ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈ చంద్రశేఖర్, కాలనీ ప్రెసిడెంట్ ఉదయ్ కుమార్,వైస్ ప్రెసిడెంట్ కిషోర్ ట్రెజరీ కిషన్,డైరెక్టర్లు వందరి నాథ్,లక్ష్మి కుమారి,కామాక్షమ్మ, శాస్త్రి రవీందర్ రెడ్డి రామ రావు తదితరులు పాల్గొన్నారు.

గోనెమ్మ బస్తిలో బోనాల ఉత్సవాలు

పటాన్ చెరు, జూలై 13 (యదార్థవాది): దేవాలయాల్లో బోనాల ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ తెలిపారు. పటాన్ చెరు గోనెమ్మ బస్తీలోని దేవాలయంలో నిర్వహించిన బోనాల మహోత్సవంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ముదిరాజ్ భవన్ సమీపంలో పోచమ్మ దేవాలయంలో నిర్వహించిన బోనాలలో కూడా ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా బోనాల మహోత్సవ నిర్వాహకులు నీలం మధు ముదిరాజ్ ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దేవాలయాల వద్ద బోనాల మహోత్సవానికి భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. పండుగలకు అధికార హోదా కల్పించడంతోనే ఇది సాధ్యమైంది అని చెప్పు కొచ్చారు. మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ ను బోనం ఎత్తుకున్న మహిళలు అమ్మవారిని మొక్కు కోవాలని సూచించారు. మరోసారి బీఆర్ఎస్ ను ప్రజలందరూ దీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప్పరీ నర్సింలు మెట్టు కృష్ణ తులసి దాస్ అశోక్, మేకల రాజు, మనోజ్,సందీప్,రాజు రమేష్,నవీన్, జాతర నిర్వాహకులు ఎంఎంఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తక్కురూ వాడ నుండి కుకుమార్ లింక్ వరకు బిటి రోడ్ నిర్మాణం పనులకు మోర్తాడ్ పెద్దవాగు రోడ్డుపై శంకుస్థాపన,6.80 కోట్ల వ్యయంతో మోర్తాడ్ నుండి బషీరాబాద్ వయా వడ్యాట్ బిటి రోడ్ డబుల్ లైన్ పనులకు మోర్తాడ్ మార్కెట్ వద్ద, వడ్యాట్ గ్రామంలో శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రైతులను,ప్రజలను ఉద్దేశించి మంత్రి ప్రసంగించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో బాల్కొండ నియోజకవర్గంలో అభివృద్ధి పనుల పరంపర నిరంతరాయంగా కొనసాగుతుందని చెప్పారు. మోర్తాడ్ ప్రాంత రైతులకు ప్యాకేజీ 21 ద్వారా ప్రతి మూడు ఎకరాలకు ఒక బెట్లెట్ పెట్టి,మిషన్ భగీరథ లాగా ఇంటింటికీ నల్లా నీరు ఇచ్చినట్టు వ్యవసాయ పొలాలకు నీరు అందించే ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. వర్షాలు రాకున్నా సాగు నీరు అందించేందుకు కృషి చేస్తున్నామని వెల్లడించారు. కేసీఆర్ రైతు బంధు,రైతు భీమా,24 గంటల ఉచిత విద్యుత్,కరువు కాలంలో కూడా కాళేశ్వరం నీళ్లు ఇస్తూ రైతులకు భరోసాగా నిలబడితే కాంగ్రెస్ పార్టీ వాళ్ళేమో రైతులకు హాని తలపెట్టే మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ అనవసరంగా రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తున్నదు, మేమొస్తే మూడు గంటల కరెంట్ ఇస్తమని కాంగ్రెస్ వాళ్ళు అన్యాయంగా దుర్మార్గంగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాత్రి పూట మూడు గంటల కరెంట్ ఇచ్చి రైతులను గోసపెట్టిన పాత రోజులు మళ్ళీ మనకు కావాలా? కాంగ్రెస్ రేవంత్ రెడ్డి మాటలపై రైతులు ఆలోచన చేయాలని మంత్రి కోరారు. అన్నం పెట్టే రైతన్నకు సున్నం పెట్టాలని చూస్తున్న వారిని తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. రైతులంతా ఓకే కులం పార్టీలతో రైతులకు సంబంధం ఉండదన్నారు. సీఎం కేసీఆర్ పార్టీలకు,కులాలకు,రాజకీయాలకు అతీతంగా రైతులను అక్కున చేర్చుకున్నాడని గుర్తు చేశారు. కేసీఆర్ ఇచ్చే నీళ్లు,కరెంట్ ఒక్క బిఆర్ఎస్ రైతుల పొలాల్లోకే పోవు కదా..రైతులందరి ప్రయోజనాల కోసమే ఆలోచించే వ్యక్తి కేసీఆర్ అని అన్నారు. మంచి చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని రాజకీయాలకు అతీతంగా రైతులు,ప్రజలు కడుపులో పెట్టుకొని కాపాడుకోవాలన్నారు. అభివృద్ధి చేయడం మా వంతు.మాకు బలాన్ని చేకూరుస్తూ ఓటుతో ఆశీర్వదించడం మీ వంతు అని ప్రజలను విజ్ఞప్తి చేశారు. కేసీఆర్ ప్రభుత్వ సంక్షేమ పథకాలపై గ్రామాల్లో విస్తృత చర్చ జరగాలని మంత్రి కోరారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి వైస్ చైర్మన్ రమేష్ రెడ్డి బిఆర్ఎస్ నాయకులు కోటపాటి నర్సింహ నాయుడు,స్థానిక ప్రజాప్రతినిధులు, మండల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కజ్జర్ల గ్రామంలో.. గడప గడపకు కాంగ్రెస్

తల మడుగు, జూలై 13(యదార్థవాది) : మండలోని కజ్జర్ల గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ నాయకులు పర్యటన, కాంగ్రెస్ శ్రేణులు గ్రామస్తులు దప్పు చప్పులతో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు సాజిద్ ఖాన్ త్రిముఖ పోటీలో ఉన్న వన్నెల అశోక్, నరేష్ జాదవ్, ఆడే గజేందర్, దౌలత్ రావు స్థానిక జెడ్పిటిసి గోక గణేశ్ రెడ్డి కి ఘన స్వాగతం పలికారు. ముందుగా వచ్చిన నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కజ్జర్ల గ్రామంలో కాంగ్రెస్ నాయకులు గడపగడపకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ హామీలను వివరిస్తూ కరపత్రాలతో ప్రజలకు అందజేశారు. మండల కన్వీనర్ రాజేశ్వర్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరము ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బోథ్ నియోజకవర్గంలో త్రిముఖ పోటీ ఉన్న స్వచ్ఛందంగా టికెట్ ఎవరికీ ఇచ్చిన అధిష్ఠానం వరకు పని చేస్తామని అన్నారు.ఈ సందర్భంగా అదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సాజిద్ ఖాన్ మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ సోనియా గాంధీ అమ్మ అని కాంగ్రెస్ పార్టీని ఇచ్చినది ఇందిరమ్మ ఇల్లు అని వైఎస్ రాజశేఖర్ రెడ్డి రుణమాఫీ ఉచిత కరెంటు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తలమడుగు జడ్పిటిసి గోక గణేష్ రెడ్డి మండల కాంగ్రెస్ కన్వీనర్ కళ్యాణ లక్ష్మి రాజేశ్వర్ త్రిముఖ పోటీ దారులు ఎమ్మెల్యే కోసం ఆశిస్తున్నటు వంటి నరేష్ జాదవ్, దాక్టర్ వెన్నెల అశోక్, ఆడే గజేందర్, ఈ ప్రకాష్ రావు ఎంపీటీసీలు గోదావరి కమలాకర్ వెంకన్న యాదవ్ పిఏసిఎస్ సుంకిడి డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి గ్రామస్తులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జనగామలో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్

కొమ్మూరి ప్రతాపరెడ్డి కార్యాలయంలో ఏర్పాటు

జనగామ, జూలై 13 (యదార్థవాది): జనగామ నియోజకవర్గంలో డ్రైవింగ్ వచ్చి లైసెన్స్ లేని యువకులకు డ్రైవింగ్ లైసెన్స్ కలిగివుండాలి అని కొమ్మూరి ప్రతాప్ రెడ్డి యువత కోసం ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సదా అవకాశాన్ని జనగామ నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరడం జరిగింది. డ్రైవింగ్ లైసెన్స్ కావాల్సిన వారు జనగామలోని సిద్దిపేట రోడ్ లో కొమ్మూరి ప్రతాప్ రెడ్డి క్యాంపు కార్యాలయానికి వచ్చి దరఖాస్తు చేసుకోగలరు. నియోజకవర్గ పరిధిలోని అన్ని మండల యువతి, యువకులు జనగామ కొమ్మూరి క్యాంపు కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఏర్పాట్లు చేయడం జరిగింది. కావున యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావద్దని ఫ్రీ లైసెన్స్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా నాయకులు జిల్లెల్ల సిద్దారెడ్డి జనగామ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్ కిసాన్ కాంగ్రెస్ జనగామ పట్టణ అధ్యక్షులు మోటే శ్రీనివాస్ జనగామ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లింగాల నర్సిరెడ్డి పట్టురి శ్రీనివాస్, దాసరి శేఖర్,జనగామ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల సతీష్ ,బండారు శ్రీనివాస్, జాయ మల్లేష్,యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి క్రాంతి, గందమల్ల కమలాకర్ అర్షద్ రహమాన్ లింగాల వెంకట్ రాంరెడ్డి పిడుగు రమేశ్ కొమ్మూరి యువసేన జనగామ మండల అధ్యక్షలు బక్క ప్రవర్ధన్ కొమ్మూరి యువసేన జనగామ మండల వైస్ ప్రెసిడెంట్ గాజుల రాజు మారబోయిన ప్రకాష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

కోర్టుల చుట్టూ కాదు..

జనం చుట్టూ తిరిగితే.. డిపాజిట్ దక్కుతుంది

వేములవాడ బ్రిడ్జిపై బిఆర్ఎస్ ధర్నా

వేములవాడ, జూలై 13(యదార్థవాది) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇస్తున్న ఉచిత విద్యుత్ విషయంలో కాంగ్రెస్ పార్టీ ఎంపి, పిసిసి రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు వేములవాడ బ్రిడ్జి పై ఎమ్మెల్యే రమేష్ బాబు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలతో నిరసన తెలిపారు. రెండు వేల మందితో మహాధర్నా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ కరువు కాటకాలతో ఉన్న రాష్ట్రం ఈరోజు సుభిక్షంగా ఉన్నది రైతులకు 24 గంటల కరెంటు ఇస్తున్న ఏకైక ముఖ్యమంత్రిగా కేసీఆర్ మాత్రమే నిలిచారు కెసిఆర్ నినాదం మూడు గంటలు కాదు సంవత్సరానికి మూడు పంటలు. రైతులను నిజంగా రాజులు చేసిన ఘనత కేవలం కేసీఆర్ కు మాత్రమే దక్కింది, రైతులకు జరుగుతున్న మంచిని ఓర్వలేక, రేవంత్ రెడ్డి నూటికి ఏది వస్తది మాట్లాడుతున్నాడు కాంగ్రెస్ పార్టీకి సరైన బుద్ధి చెప్పాలి దేశం కోసం జరగబోయే ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి. అని అన్నారు. మొన్న కేసీఆర్ ను కలిసి ముంపు గ్రామాల పెండింగ్లో ఉన్నది నా ఫైల్ లో ముందున్న ఫైలు ముంపు గ్రామాల సరైన న్యాయం తప్పకుండా చేస్తా అని హామీ ఇచ్చారని చెప్పారు. కొందరు వెన్నుపోటు దారులు మాట్లాడతారు. ఫోటో ఫోన్లో కాదు గుండెల్లో ఉండాలని అన్నారు. నా వెనుక ఉండే వెన్నుపోటు దారులకు ఖబడ్డార్ ప్రజల ఆలోచన విధాలే నన్ను ముందుకు సాగిస్తాయి. ఏ టికెట్ వెనుక నేను పరిగెత్తాల్సిన అవసరం లేదని అన్నారు. మరికొందరు హైకోర్టు చుట్టూ తిరుగుతున్నారు. కోర్టు చుట్టూ కాదు జనం చుట్టూ తిరుగు డిపాజిట్ అయిన దక్కుతాయి అని వేములవాడ కాంగ్రెస్ నేత గురించి వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ అరుణా రాఘవ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మాధవి రాజు, సెస్ చైర్మన్ చిక్కాల రామా రావు, టెక్స్ టైల్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, జగిత్యాల జిల్లా జెడ్పీ. వైస్ చైర్మన్ హరి చరణ్ రావు, మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డి, మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు, పార్టీ గ్రామ శాఖా అధ్యక్షులు, సభ్యులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, సభ్యులు, ఎంపీపీ లు, జెడ్పీటీసీ. లు, కౌన్సిలర్స్, సర్పంచులు ఉప సర్పంచులు ఎంపీటీసీ లు పాక్స్ చైర్మన్లు, డైరక్టర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, డైరక్టర్లు, సెస్ డైరక్టర్లు, రైతు సమన్వయ సమితి గ్రామ అధ్యక్షులు, మెంబర్లు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. నిరసన వల్ల ట్రాఫిక్ కు ఎలాంటి ఆటకం కలగకుండా ట్రాఫిక్ పోలీస్‌లు బందోబస్తు నిర్వహించారు.

గోకవరం, జూలై 13 (యదార్థవాది): జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పాఠం శెట్టి సూర్యచంద్ర తండ్రి నారాయణ మూర్తి ఇటీవలే మరణించడంతో సూర్యచంద్ర కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ నారాయణ మూర్తి చిత్రపటానికి పూలమాలవేసి అంజలి ఘటించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కిర్లంపూడి మండలం తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు పాఠం శెట్టి రవి, క్లస్టర్ ఇంచార్జి పాఠం శెట్టి మురళీకృష్ణ, కుంచే తాతాజీ, కర్నాకుల పెద్దకాపు, పాఠం శెట్టి కొండరాజులు, పాఠం శెట్టి నాగేశ్వరరావు, బూరుగుపూడి ఫిషర్ మాన్ సొసైటీ చైర్మన్ మురా సత్తిబాబు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

కాంగ్రెసొళ్ళవి పగటి కలలు మండల అధ్యక్షులు గంగారాం

కంగ్టి, జూలై 13(యదార్థవాది): అధికారం కోసం కాంగ్రెసొళ్ళు పగటి కలలు కంటున్నారని బీఆర్ఎస్ పార్టీ మండల ప్రెసిడెంట్ గంగారాం అన్నారు.బీఆర్ఎస్ రైతుల పార్టీ అని ఉచిత విద్యుత్ ఇస్తున్న ఏకైక పార్టీ మనదన్నారు. తడ్కల్ గ్రామంలో పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా అయన దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. కాంగ్రెస్ పార్టీ రైతులపై అనుసరిస్తున్న కపట ప్రేమను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని గంగారాం అన్నారు.నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని లేకుంటే ఫేడ్‌లో సింగిల్ డిజిట్ కే పరిమితం అవుతారని అయన అన్నారు. తడ్కల్ సర్పంచ్ మనోహర్ గాంధీ నగర్ సర్పంచ్ శంకర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీకి రాజీనామా చేసిన జిల్లా అధ్యక్షుడు

విశాఖ వైసీపీలో స్వేచ్ఛ కరువు: పంచకర్ల రమేష్ బాబు

విశాఖపట్నం, జూలై 13(యదార్థవాది) ఏడాది కాలంగా ఎన్నో సమస్యలు సీఎం దృష్టికి తీసుకుని వెళ్ళాలని ప్రయత్నించాను.కానీ వీలు కాలేదు, ప్రజా సమస్యలు, క్రింది స్థాయిలో సమస్యలను తీర్చలేనప్పుడు ఈ పదవిలో ఉండటం, పార్టీలో ఉండటం సమంజసం కాదని రాజీనామా చేస్తున్నాను. అధ్యక్షుడు అంటే స్వేచ్ఛయుత పరిస్థితులు ఇవ్వలేని పార్టీలో ఉంటే ఉపోయోగం ఏమి ఉంటుంది. చాలా వరకు విమర్శించక పోవడమే నాకు రాదు.సామాజిక వర్గ మీటింగ్ లు పెట్టొద్దని పార్టీ ఆదేశించింది. ఏ నియోజక వర్గంలోకి వెళ్లిన అక్కడి ఎమ్మెల్యే కు అనుకూలంగా సుబ్బారెడ్డి మాట్లాడతారు. మాట్లాడే హక్కు లేని పార్టీలో ఉండే తత్త్వం తనది కాదన్నారు. అలాని నాకు సుబ్బారెడ్డికి ఏ విభేదం లేదు. కార్యకర్తలు అభిమానులతో చర్చించి త్వరలో రాజకీయ భవిష్యత్తును ప్రకటిస్తానని ఆయన పేర్కొన్నారు.

మృతుల కుటుంబాలను ఓదార్చిన మంత్రి

మోర్తాడ్, జూలై 13 (యదార్థవాది): వడ్యాట్ ఉప సర్పంచ్ మహేష్ మామ ఇటీవల మృతి చెందగా ఉప సర్పంచ్ మహేష్ ను, వారి కుటుంబ సభ్యులను గురువారం మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి పరామర్శించారు. వారికి మనోధైర్యం చెప్పారు. భీంగల్ మండలం బాబానగర్‌లో జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, భీంగల్ మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాణిక్యాల శ్రీనివాస్ తల్లి ఇటీవల మృతి చెందగా ఇవాళ శ్రీనివాస్ ను వారి కుటుంబ సభ్యులను మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి పరామర్శించి,ఓదార్చారు. వారి మాతృమూర్తి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

రహదారి పైనే చెత్తా చెదారం

గోల్నాక, జూలై 13 (యదార్థవాది): గోల్నాక డివిజన్ లోని ఆక్వా హెూటల్ లైన్ లో గురువారం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు దూసరి శ్రీనివాస్ గౌడ్ అధికారులతో కలిసి పాదయాత్ర నిర్వహించి అక్కడి సమస్యలను తెలుసుకున్నారు. ఈ పాదయాత్రలో జిహెచ్ఎంసి డిఈ ప్రవీణ్ కుమార్, వర్క్ ఇన్స్పెక్టర్ మనోహర్, ఎస్ఎఫ్ఎ శ్రీధర్ లు పాల్గొన్నారు. ఆక్వా హెూటల్ సమీపంలో గోతుల మయంగా తయారైన రోడ్డును పూర్తిగా తొలగించి కొత్త రోడ్డును వేయాలని ఆయన అధికారులను కోరారు. అక్కడ చెత్తాచెదారం వేయకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

పటాన్ చెరు, జూలై 13 (యదార్థవాది): అమ్మవారి కరుణా కటాక్షాలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. ఆషాడ మాసం పురస్కరించుకొని పటాన్ చెరు పట్టణంలో నిర్వహించిన బోనాల పండుగ సందర్భంగా వివిధ దేవాలయాలను ఎమ్మెల్యే జిఎంఆర్ దర్శించుకున్నారు.ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిఎంఆర్ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫలహారం ఊరేగింపును ఎమ్మెల్యే దంపతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో అన్ని అన్ని మతాల పండుగలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. పటాన్ చెరు నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాలలో బోనాలపండుగనుప్రజలందరూభక్తిశ్రద్ధలతో నిర్వహించుకుంటున్నారని తెలిపారు.అమ్మవారి కృపతో రాబోయే ఎన్నికల్లో సీఎం కేసీఆర్ ప్రభుత్వం హ్యాట్రిక్ విజయాన్ని నమోదు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమాల్లో పటాన్ చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్,నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు,గ్రామ పుర ప్రముఖులు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయండి

కండ్లకు గంతలు కట్టుకుని కార్మికుల నిరసన

ఎడపల్లి, జూలై 13 (యదార్థవాది): గ్రామపంచాయతీ కార్మిక సంఘాల జేఏసీ ఇచ్చిన పిలుపులో భాగంగా గురువారం ఎడపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ దీక్ష శిబిరంలో మండలానికి చెందిన గ్రామ పంచాయతీ కార్మికులు, ఉద్యోగులు దీక్షలు కూర్చొని కండ్లకు గంతులు కట్టుకొని నిరసన ను తెలపడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్మిక సంఘాల జేఏసీ నాయకులు మాట్లాడుతూ కార్మికులు ఎనిమిది రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోక పోవడాన్ని తీవ్రంగా విమర్శించారు. గ్రామపంచాయతీ సిబ్బంది సందరినీ పర్మినెంట్ చేయాలని, పంచాయతీ కార్మికులకు జీవో నెం.60 ప్రకారం వేతనాలు పెంచాలని, ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి వేతనాలు ఇవ్వాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని,కారోబార్,బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శిగా నియమించాలని, కార్మికులకు రావలసిన వేతన బకాయిలను వెంటనే చెల్లించి, పీఎఫ్ ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ సౌకర్యాలను కల్పించాలని బి.మల్లేష్,గంగాధర్లు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజమణి,పద్మ, ఎంఐ.లక్ష్మి, శ్రీను,రాజు కుంట సంతోష్,రైమత్, పాండు, యశ్వంత్, స్వామి, రాజయ్య తదితరులతో పాటు అన్ని గ్రామాలకు చెందిన పంచాయతీ కార్మికులు సిబ్బంది ఉద్యోగులు పాల్గొన్నారు.

బాలాపూర్ లో బోనాల ఉత్సవం

బాలాపూర్, జూలై 13 (యదార్థవాది): మహేశ్వరం అసెంబ్లీ పరిధిలోని బాలాపూర్ గ్రామంలో ఆషాఢ మాసం బోనాల పండుగ సందర్భంగా శ్రీ శ్రీ మహాకాళీ దేవాలయం అమ్మ వారి దేవాలయంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొలన్ శంకర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్య అతిథులు బిజెపి రాష్ట్ర ఉపా ధ్యక్షుడు దా గంగిడి మనోహర్ రెడ్డి, అధికార ప్రతినిధి తుళ్ళ వీరేందర్ గౌడ్, జిల్లా ఆధ్యక్షులు బొక్క నర్సింహ రెడ్డి, రాష్ట్ర నాయకులు శ్రీ బి పాపయ్య గౌడ్, అందెల శ్రీరాములు యాదవ్, మిర్డె సుదర్శన్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, ఆదర్ల మహేష్, సామ సంజీవ రెడ్డి, గుర్రం మల్లారెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు సీహెచ్ వెంకట్ రెడ్డి, కార్పొరేటర్లు గౌర శ్రీనివాస్, అనిత ప్రభాకర్, సునీత శ్రీకాంత్,నాయకులు రామిడి శేఖర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, ఎం ప్రభాకర్ రెడ్డి, సాయికుమార్, లక్ష్మణ్ రాజు, చంద్రపాల్ రెడ్డి, కుంటి భాస్కర్, విజయ్ కుమార్, నాగార్జున, సంపత్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి లను శాలువాలతో సత్కరించారు.

నోటీసులు ఇవ్వకుండా కూల్చడం తగదు

సీఐటీయు జిల్లా అధ్యక్షులు మహేందర్ రెడ్డి

మనోహరాబాద్, జూలై 13 (యదార్థవాది) : మనోహరాబాద్ మండలంలోని కాళ్ళకల్ లో అక్రమ కట్టడాల పేరుతో ఎటువంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా ఇండ్లను కూల్చడాన్ని సిఐటియు మెదక్ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఎంతో కష్టపడి ప్రతి రూపాయిని పోగుచేసి ఇండ్లను నిర్మించుకుంటే అనుమతులులేవని ముందస్తు సమాచారం ఇవ్వకుండా నోటీసులు ఇవ్వకుండా ఇండ్లను కూల్చాలని ఆదేశాలు జారీ చేయడం ఏమిటని సిఐటియు మెదక్ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుందన్నారు. కాళ్ళకల్ పారిశ్రామిక ప్రాంతంలో అనేక వెంచర్లు అనుమతులు లేకుండా ఉన్నాయని వాటికి రాజకీయ అండ దండలు ఉన్నాయని వాటిని కూల్చడం లేదని వారు అన్నారు. గురువారం కూల్చిన ఇండ్లకు నోటీసులు ఇవ్వకుండా కూల్చిన సంబంధిత అధికారులే బాధ్యత వహించి నిర్మించి ఇవ్వాలని జిల్లా అధ్యక్షులు మహేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

● అభివృద్ధి పనులపై బహిరంగ చర్చకు సవాల్

హబ్సిగూడ, జూలై 13 (యదార్థవాది): ఉప్పల్ నియోజకవర్గం చిల్కానగర్ డివిజన్ లో ఉప్పల్ ఎస్సీ సెల్ చైర్మన్ హెచ్ఆర్ మోహన్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వంజరి సంతోష్ లు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. బిఆర్ఎస్ నాయకులారా కాస్త ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడితే బాగుంటుందని హెచ్చరించారు. రాగిడి లక్ష్మారెడ్డిని విమర్శించే స్థాయి నీది కాదురా నాయనా వాస్తవాలు తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే చేసిన అభివృద్ధికి నిన్న మొన్న చేస్తున్న మల్లాపూర్ డివిజన్ అశోక్ నగర్ లో పాదయాత్రకు వచ్చిన స్పందన కు ప్రజల నుండి వ్యతిరేకత వస్తున్నది మీరు చూడట్లేదా..? లేక మీ కళ్ళు మూసుకుపోయాయా అని ఎద్దేవా చేశారు. అభివృద్ధి అంటే బఫర్ జోన్ లో ఉన్న ప్రభుత్వ భూములు కబ్జా చేయడం, డబల్ బెడ్ రూమ్ లో మీ అనుచరుల చేతివాటం, దళిత బందులో దళారి బంధుగా మార్చడం మీకు మీరే సరి పాటి, రండి, రాగిడి లక్ష్మారెడ్డి వినిరిన సవాలును స్వీకరించండి దమ్ము ధైర్యం ఉంటే ప్రజల ముందుకు రండి అన్ని ప్రజాక్షేత్రంలోనే తెలుసుకుందామని చర్చకు రమ్మని ఆహ్వానించారు. సర్వే నంబర్ 51 చిల్కానగర్ లో ఎమ్మెల్యే ప్రధాన అనుచరుడు భూకబ్జాలకు పాల్పడడం ఇది నిజం కాదా..? అలాగే సర్వేనెంబర్ 793 789 లలో కూడా భూకబ్జాలు చేయడం నిజం కాదా? రా దమ్ముంటే చిల్కానగర్ గడ్డ పైన దీనిపై చర్చిద్దామని సవాల్ విసిరారు. మా నాయకుడు రాగిడి లక్ష్మారెడ్డి గత 25 సంవత్సరాలుగా ప్రజాక్షేత్రంలో ఏ పదవులు ఉన్నా లేకున్నా ప్రజలతో మమేకమై ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజా పక్షాన పోరాడి నాయకుడు ఆ నాయకుడి గురించి మాట్లాడే అర్హత కానీ మా నాయకుడి వైపు చూసే అర్హత కానీ మీకు లేదని మరోసారి హెచ్చరించారు. ప్రజా క్షేత్రంలో రాగిడి లక్ష్మారెడ్డికి విశేష స్పందన లభిస్తున్నందున ఓర్వలేక పాలక పక్షం నేతలు ఇలాంటి దుష్ప్రచారం చేస్తున్నారు. గుర్తు పెట్టుకోండి తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమని, ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరవేసేది రాగిడి లక్ష్మారెడ్డి అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యువజన కాంగ్రెస్ సెక్రెటరీ సాయిబాబా యువజన నాయకుడు శ్రావణ్ కుమార్ ఆమీర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ వస్తే.. రైతులను ముంచడం ఖాయం

మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నున్న రమణ

డోర్నకల్, జూలై 13 (యదార్థవాది): ఎన్నికల ముందే కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వైఖరి బయట పడిందని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నున్న రమణ అన్నారు , గురువారం మున్సిపల్ కేంద్రంలోని విద్యుత్ సబ్బేషన్ దగ్గర రేవంత్ రెడ్డి రైతులను అవమానించే విధంగా అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు నాయకులు రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మకు ఉరివేసి దగ్గం చేశారు, ఎన్నారైలతో ఉచిత విద్యుత్ 24 గంటలు ఇవ్వకూడదు 8 గంటల ఇవ్వాలని అనుచిత వ్యాఖ్యలు చేయటం రేవంత్ రెడ్డికి దిగజారు తనానికి నిదర్శనమని తీవ్రంగా ఖండిస్తూ కేటీఆర్ పిలుపు మేరకు మండల పార్టీ ఆధ్వర్యంలో నిరసనగా రేవంత్ దిష్టిబొమ్మను ఉరి దగ్గం చేశారు.రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నున్న రమణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల సంక్షేమమే ధ్యేయంగా అహర్నిశలు కృషి చేస్తున్నారని రైతు పక్షపాతి అని అన్నారు.24 గంటల ఉచిత కరెంటుతో తెలంగాణలో రైతులు సుఖ సంతోషాలతో ఆత్మహత్యలకు పాల్పడకుండా తెలంగాణ రాష్ట్రం అన్నపూర్ణ రాష్ట్రంగా మారిందన్నారు.రైతన్నల కోసం సీఎం కేసీఆర్ అనేక పథకాలు ప్రవేశ పెట్టడమే కాకుండా రైతుల అభ్యున్నతికి ఎల్లప్పుడూ కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.బిజెపి పార్టీ ఒకవైపు మోటార్లకు మీటర్లను పెడదామని మరొకరు అంటూ రైతులను ముంచడానికే వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు.వెంటనే రేవంతు రెడ్డి వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న, మార్కెట్ చైర్మన్ విద్యాసాగర్, ఎంపీపీ బాలు నాయక్, సొసైటీ చైర్మన్ చే రెడ్డి బిక్షం రెడ్డి, బి.ఆర్.ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు కళ్లెపు సతీష్ కుమార్ గౌడ్ , సర్పంచులు బోయినపల్లి వెంకన్న ,అంకతి సీతారామయ్య, కౌన్సిలర్లు పోటు జనార్దన్, సురేందర్ కుమార్ జైన్, అశోక్, శరత్, కో ఆప్షన్ మారబోయిన రామ్ భద్రం, నాయకులు కొత్త వీరన్న, యశో దర్ జైన్, రమేష్, వచ్చిపాల శీను వాస్.

రవీంద్ర భారతి.. యాజమాన్యంపై చర్యలు తీసు కోవాలి

పిడిఎస్ యు విజృంభణ డిమాండ్

గోకవరం, జూలై 13 (యదార్థవాది): ఉన్నత విద్య-నాణ్యమైన విద్య అందిస్తామని చెప్పుకుంటూ విద్యను వ్యాపారంగా చేసిన, చేస్తున్న జగ్గంపేట రవీంద్ర భారతి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ప్రగశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పిడిఎస్యు విజృంభణ) డిమాండ్ చేసింది.గురువారం గోకవరంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పిడి ఎస్ యు విజృంభణ జిల్లా కార్యదర్శి శ్రీకాంత్ మాట్లాడుతూ కాకినాడ జిల్లా జగ్గంపేటలో రవీంద్ర భారతి పబ్లిక్ స్కూల్లో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు తీసేస్తున్నామని,పిల్లలకుటీసీలుఇచ్చేస్తున్నామనియాజమాన్యం తల్లిదండ్రులతో చెప్పడం ఆందోళనకరంగా ఉందని ఆయన అన్నారు. ప్రధానంగా ఈ స్కూల్ ఎత్తివేసే ఉద్దేశం ఉంటే ముందుగానే మండల విద్యా, జిల్లా అధికారులకు,తల్లిదండ్రులకు తెలియజేయాలి.కానీ ఈ యాజమాన్యం నిర్లక్ష్య వైఖరితో, రాజకీయ అండదండలతో కనీసం సమాచారం ఇవ్వకుండా ఇలా ఎత్తివేయడం చాలా దారుణం అన్నారు. ఈ స్కూల్లో వేలకు వేలుఫీజులువసూలు చేస్తూ ఉన్నారు. ఈ స్కూల్లో ఫైర్ సదుపాయం కానీ,వాహనాల ఫిట్నెస్ కానీ, ప్లే గ్రౌండ్ కానీ ఇప్పటికీ లేకపోవడం, విద్యాశాఖాధికారుల నిర్లక్ష్య వైఖరి కూడా కనబడుతుందని ఆయన విమర్శించారు.లిఅలాగే మండలంలో అనుమతులు లేకుండా చాలా స్కూళ్లుపుట్టగొడుగు ల్లాగాపుట్టు కొస్తున్నాయని ఆయన తెలిపారు. విద్యాశాఖాధికారుల నిర్లక్ష్యం వల్ల ఇలాంటి సంఘటనలు వస్తున్నాయని తెలిపారు.తక్షణమే జగ్గంపేట రవీంద్ర భారతి స్కూల్ ను ఉన్నత విద్యాశాఖాధికారులు పరిశీలించి, విచారణ చేపట్టి, యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకొవాలి.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చేయాలని, ప్రతి స్కూలుపై మండల,జిల్లా విద్యా శాఖాధికారుల పర్యవేక్షణ పూర్తి స్థాయిలో ఉండాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంజిబాబు, లోవరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

తూప్రాన్ లో.. ముఖ్యమంత్రి ఓఎస్‌డి పర్యటన

- మల్కాపూర్ లో నాటిన మొక్కలకు నీళ్లు పోస్తున్న ఓ ఎస్ డి.అధికారి ప్రియాంక వర్గీస్, జిల్లా కలెక్టర్ రాజార్షి షా, అడిషనల్ కలెక్టర్ ప్రతిమసింగ్..
- సీఎంఓ.ఓఎస్డి.ప్రియాంక వర్గీస్ జిల్లా కలెక్టర్ రాజార్షిషా, అడిషనల్ కలెక్టర్ ప్రతిమసింగ్ హాజరు

తూప్రాన్, జూలై 13 (యదార్థవాది): తూప్రాన్ మండల పరిధిలోని దాతర్పల్లి గుండ్రెడ్డిపల్లి మల్లాపూర్ గ్రామాలలో హరితహారం మొక్కల కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఇందులో భాగంగా సిఎంఓ, ఓ ఎస్ డి ప్రియాంక వర్గీస్ అధికారి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రాజార్షి షాతో పాల్గొని మొక్కలు నాటారు. దాతర్ పల్లి లోని 95 ఎకరాల విస్తీర్ణంలో బృహత్ పల్లె ప్రకృతి ఏర్పాటుచేసిన విధానాన్ని గ్రామస్తులు గ్రామ సర్పంచ్ మొక్కలు నాటిన విధానాన్ని తిలకించి గ్రామ సర్పంచ్ బ్రాహ్మణపల్లి నరసమ్మను అధికారులను ప్రశంసించారు. గ్రామంలో జరిగిన అభివృద్ధినీ గ్రామంలోని మహిళలతో కాసేపు ముచ్చటించి అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో సరైన స్కూలు లేక పిల్లలకు ఇబ్బందుల ఏర్పడుతున్నాయని అంగన్వాడి కేంద్రం లేదని ఫంక్షన్ హాల్ లేదని రహదారి లేక ఇబ్బందులు ఉన్నాయని గ్రామంలోని టిఆర్ఎస్ సీనియర్ కార్యకర్త సాయిబాబా కొందరు మహిళలు ఆమెతో మొరపెట్టుకున్నారు. గుండ్రెడ్డిపల్లిలో అనంతరం గుండ్రెడ్డిపల్లి గ్రామాన్ని సందర్శించి చెరువు కట్ట వద్ద ఉన్న సంపత్ వనంలో హరితహారం మొక్కలను ఆమె చేతుల మీదుగా నాటారు. నాటిన విధానాన్ని పెంచిన విధానాన్ని అడిగి తెలుసుకుని ప్రశంసించారు. గ్రామంలో అభివృద్ధి పనులు అద్భుతంగా జరిగాయని గ్రామ సర్పంచ్ శ్రీలతని ప్రశంసించారు. ఆదర్శ గ్రామం మల్కాపూర్ లో మండలంలోని ఆదర్శ గ్రామమైన మల్కాపూర్ ను ఓఎసిడి అధికారి సందర్శించి జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను తిలకించారు. తూప్రాన్ మండలంలో అద్భుతమైన వసతులు వనరులను ఏర్పాటు చేసుకున్న విధానాన్ని దారి పొడుగున పెరిగిన హరిత మొక్కలను సెగ్రికేషన్లో ఏర్పాటు చేసిన ప్రతి కార్యక్రమాన్ని తిలకించి గ్రామ సర్పంచ్ మహాదేవిని, గ్రామాన్ని అద్భుతంగా తీర్చిదిద్దారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్, డి ఆర్ డి ఓ. డి ఎఫ్ ఓ, ఎంపీడీవో అరుంధతి, ప్లానిటేషన్ మేనేజర్, ఏపీఓ, టిఆర్ఎస్ నాయకులు పంజాల ఆంజనేయులు గౌడ్, గ్రామల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ ఎమ్మెల్యే టికెట్ ఇవ్వండి

ఏనుముల మహేష్ కుమార్

ఉప్పల్, జూలై 13 (యదార్థవాది): ఉప్పల్ నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే టికెట్ ఆశిస్తున్నట్లుగా బడుగు బలహీన వర్గాల నాయకుడు ఎనుముల మహేష్ కుమార్ తెలిపారు. గతంలో ప్రజలకు చేరువుగా, మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఉద్యమ నేతగా ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఉప్పల్ నుండి తారస్థాయికి తీసుకెళ్లి తెలంగాణ సాధించడంలో సఫలమైనారు. 2013లో భారతీయ జనతా పార్టీలో చేరి ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పదవిని చేపట్టి సామాజిక వర్గానికే కాకుండా ప్రజలకు ఉంటూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలని ప్రజలకు చేరవేస్తూ ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ 2016లో జిహెచ్ఎంసి కార్పొరేషన్ ఎలక్షన్లలో హెచ్ బి కాలనీ నుండి కార్పొరేటర్ గా బరిలో నిలిచారు. మల్లాపూర్ లో 36 కాలనీల సంక్షేమ సంఘం అధ్యక్షునిగా బదు సంవత్సరాలు బాధ్యత వహించి కాలనీల సంక్షేమం కోసం పనిచేయడం జరిగిందని ఆయన చెప్పుకొచ్చారు. అలాగే ఉప్పల్ నియోజక వర్గంలో అన్ని కుల సంఘాలతో అనుబంధం ఉందని వెనక్కి చూడకుండా హెచ్ బి డివిజన్ అధ్యక్ష పదవిని చేపట్టి ప్రజలకి అత్యంత చేరువగా నిలిచారు. అంతేకాకుండా నియోజకవర్గంలో ఎస్సీ జనాభా అధిక సంఖ్యలో వున్నారు. భారతీయ జనతా పార్టీ ఎస్సీ సామాజిక వర్గం నుంచి అధిష్టానం నా సేవలను గుర్తించి నాకు టికెట్ ఇస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తపరిచారు.

స్మైవాక్ లిఫ్టుల వద్ద భారీ లైన్లు

ఇబ్బంది పడుతున్న వృద్ధులు వికలాంగులు

ఉప్పల్, జూలై 13 (యదార్థవాది): ఉప్పల్ రింగ్ రోడ్డు వద్ద పాదాచారుల కోసం స్మైవాక్ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. అయితే స్మై వాక్ పైకి ఎక్కడానికి అందరూ లిఫ్ట్ లను ఆశ్రయించడంతో లైన్లలో నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. వికలాంగులు, వృద్ధులు, గర్భిణులు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతంగా ఉన్నాయి. యువకులు సైతం లిఫ్టులనే ఆశ్రయించడంతో క్యూ లైన్ లు తప్పడం లేదు. మరో పక్క నాలుగు వైపులా పాదాచారులు రోడ్డు వైపు రాకుండా ట్రాఫిక్ పోలీసులు భారీకేట్లను ఏర్పాటు చేయడం వల్ల తప్పనిసరి స్మైవాక్ నే ఆశ్రయించాల్సి వస్తుంది. వందల సంఖ్యలో పాదాచారులు లిఫ్ట్ లపైనే ఆసక్తి చూపడం క్యూ లైన్ల లో నిలబడి ఇబ్బందులు పడక తప్పడం లేదని పలువురు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ఒక్కోసారి లిఫ్టులు మొరాయించడంతో వృద్ధులు గర్భిణులు వయోవృద్ధులు పడరాని పాట్లు పడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు లిఫ్టులు సరిగా పనిచేసేలా ఇబ్బందులు కడగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

హబ్సిగూడ, జూలై 13 (యదార్థవాది) : హబ్సిగూడ విద్యుత్ సెక్షన్ పరిధిలోని రవీంద్ర నగర్ ఫీడర్ 33/11 కె.వి.హబ్సిగూడ స్ట్రీట్ నెంబర్ 8 సబ్ స్టేషన్ పరిధిలో ఈనెల 14వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ ఎన్ రామ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఫీడర్ పరిధిలోని రవీంద్ర నగర్ లైన్ 6 నుండి 17 వరకు, సాయిబాబా టెంపుల్ రోడ్డు ప్రాంతం ప్రాంతాలలో ఆ సమయంలో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు వ్యాపారస్తులు తమతో తమ సిబ్బందితో సహకరించాలని ఏఈ రాంరెడ్డి విజ్ఞప్తి చేశారు.

బోనమెత్తిన మేయర్ చిగిరింత

బాలాపూర్, జూలై 13(యదార్థవాది) ఆషాడ మాసంలో జరుగుతున్న బోనాల ఉత్సవాలు సందర్భంగా బాలాపూర్ లోని పోచమ్మ దేవాలయంలో నిర్వహించిన పూజల్లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత పాల్గొని అమ్మవారికి బోనం సమర్పించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

యువవైద్య పారం కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఎస్టీపీసీ యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడాన్ని వ్యతిరేకిస్తూ యాజమాన్యానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున కార్మికులు నినాదాలు చేశారు. అనంతరం మొదట షిఫ్ట్ విధులు బహిష్కరించి, భిక్షాటన చేస్తూ నిరసన తెలిపారు. యాజమాన్యం స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని,లేకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని కార్మికులు యాజమాన్యాన్ని హెచ్చరించారు. ఎస్టీపీసీలో పనిచేస్తున్న 3500 మంది కాంట్రాక్టు కార్మికులు తమ జీతాలు పెంగాలని ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నా, యాజమాన్యం మొండి వైఖరి అవలంబిస్తూ,కార్మికుల సమస్యలను పక్కదారి పట్టించే విధంగా వ్యవహరిస్తుండని వారు ఆరోపించారు. సెంటింగ్ లో ఉన్న ప్రమోషన్, ఇటి డిసెంటెంట్ ఉద్యోగాల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. యాజమాన్యం సమస్యలను పరిష్కరించకపోతే నిరంతరం నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

హుస్నాబాద్‌లో కాంగ్రెస్‌పై నిరసన..

సబ్ స్టేషన్ ముందు రేవంత్ దిష్టిబొమ్మకు ఉరి..
రద్దుపై నిరసన తెలిపిన రైతులు, బీఆర్ఎస్ నేతలు..

హుస్నాబాద్ ప్రతినిధి (యదార్థవాది): వ్యవసాయానికి 3 గంటల కరెంట్ సరిపోతుందని పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై హుస్నాబాద్ లో సబ్ స్టేషన్ ముందు రేవంత్ దిష్టిబొమ్మకు ఉరి వేసి అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఎమ్మెల్యే సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో రైతులకు సీయం కేసీఆర్ అండగా నిలిస్తే... కాంగ్రెస్ పార్టీ మాత్రం రైతుల పొట్టకొట్టేందుకు చూస్తుందని ఉదిత విద్యుత్ పై రేవంత్ చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని అన్నారు. నాడు టీడీపీ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలపై బషీర్ బాగ్ వద్ద ఆందోళన చేస్తున్న రైతులపై చంద్రబాబు నాయుడు కాల్పులు జరిపి ముగ్గురిని పొట్టనపెట్టుకున్నాడని, ఇవాళ అదంతా శిష్యురాలు రేవంత్ రెడ్డి కూడా ఉదిత కరెంట్ వద్దంటున్నారని, దేశానికి అన్నంపెట్టే రైతులు అంటే కాంగ్రెస్ పార్టీకి మొదటి నుంచి కండ్ల మండేనని అయన అన్నారు. మొన్ననేమో ధరణి వద్దన్నారని, ఇప్పుడేమో ఉదిత కరెంట్ వద్దని రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని ఆరోపించారు. ఈ ధర్నలో జడ్పీ చైర్మన్ రాజార్షి రాజిరెడ్డి, ఎంపీపీ మానస, హుస్నాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత, నియోజవర్గ బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో అధికారులు రైతుల వద్దకు వెళ్ళాలి..

జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్..

సిద్ధిపేట (యదార్థవాది): అయిల్ ఫాం సాగులో వేగం పెంచి ఇచ్చిన లక్ష్యాన్ని చేరేలా పని చెయ్యాలి జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్.. జిల్లా సమీకృత కార్యాలయంలో గురువారం వ్యవసాయ, ఉద్యాన వన, అయిల్ ఫెడ్ కార్పొరేషన్, డ్రీప్ కంపెని ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.. జిల్లాలో ఇప్పటివరకు సూమారు 2059 ఎకరాలు సేకరణ 600 ఎకరాల పైన మొక్కలు పెట్టడం పూర్తి చేశారని జిల్లా ఉద్యాన వన శాఖ అధికారి సునితా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆత్యంత లాభదాయకమైన పంట అయిల్ ఫాం సాగు జిల్లాలో వేగం పెంచాలని, వర్షాకాలం ప్రారంభమైనందున రైతులు పంటలు వేసేలోపు వారితో మాట్లాడి అయిల్ ఫాం సాగు వేసేలా ప్రేరెపించాలని, ఈ నెలలోనే మనం పెట్టుకున్న లక్ష్యాన్ని సాధించడానికి ప్రయత్నం చేయాలని, ఏఈఓ లు ప్రతి రైతు వద్దకు వెళ్ళి అయిల్ ఫాం వల్ల కలిగే లాభాలు తెలుపి ప్రేరణ కల్పించాలని గ్రామాల్లో అయిల్ ఫాం సాగును పెద్ద ఎత్తున ప్రచారం చెయ్యాలని అయిల్ ఫాం సాగుకు రైతులలో డిమ్ కట్టించడమే కాకుండా స్ప్రింకిషన్ జరిగాలి రోజు ఏల్లు మీదికి వెళ్ళి తెలుసుకోవాలని డిఏఓ కి తెలిపారు. ఏఓ లు వారి మండలాలోని పనిలో వెనకబడిన కష్టర్ ను రోజువారి పర్యవేక్షణ చెయ్యాలని, వాతావరణంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా అయిల్ ఫాం సాగు వల్ల చక్కటి లాభాలను తెలుపుతూ రైతులను ప్రోత్సహించాలని ఆన్నారు. వ్యవసాయ, ఉద్యాన వన శాఖ, అయిల్ ఫెడ్ కార్పొరేషన్ అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివప్రసాద్, అయిల్ ఫెడ్ కార్పొరేషన్ మెనెజర్ సురేందర్ రెడ్డి, కార్పొరేషన్ ఇంచార్జి సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

18 యేండ్లు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పివుండాలి: జిల్లా కలెక్టర్

జగిత్యాల (యదార్థవాది): 18యేండ్లు నిండి అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత సముదాయాల సమావేశ మందిరంలో ఎన్నికలకు సంబంధించిన అంశాలపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నకిలీ ఓటర్లను గురించి అర్హులైన వారిని ఓటరు జాబితాలో చేర్చాలని అధికారులను ఆదేశించారు. ఇన్ పోలింగ్ స్టేషన్ వ్యక్తిగత తనిఖీ చేసి %ఎ.టి. %పిఓ% మరియు ఎన్రికల విభాగానికి సంతకం చేసిన కాపీని తమకు అందజేయాలని ఎలక్షన్ కమిషన్ నిర్దేశించిన విధి విధానాలను అనుసరించి పోలింగ్ స్టేషన్‌ను ఖరారు చేయాలని, ఎన్నికల విభాగానికి అవసరమైన ప్రాఫార్మాలో నివేదికలను తయారు చేసి రిపోర్ట్ సమర్పించాలని ఆదేశించారు. (3) కంటే ఎక్కువ %జూం% ఉన్న స్థానాల కోసం %రూం% యొక్క గుర్తించాలని, ముసాయిదాలో గుర్తించబడిన భవనాలను, ఈ మార్గదర్శకాలను అనుసరించి సవరించిన షెడ్యూల్ ప్రకారం 6, 7, 8 ఫారమ్‌లను క్లియర్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి.ఎస్.లత, మంద మకరంద, రెవెన్యూ అధికారులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల బిక్షాటన

రోజు రోజుకు పేరుకుపోతున్న చెత్త
విరాళం ఇచ్చిన ప్రముఖ వైద్యులు శంకర్

ముస్తాబాద్, జులై 13(యదార్థవాది):రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం కేంద్రంలోని గ్రామపంచాయతీ ముందు పంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మె ఎనిమిదో రోజు కొనసాగింది. పంచాయతీ కార్మికుల సమ్మెలో భాగంగా గురువారం ముస్తాబాద్ పట్టణంలో దుకాణాలలో అన్ప్రతిలో దిష్టాకు నోసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ ఎనిమిది రోజులు పనిచేయకుండా ఉంటేనే తెల్లారిలేరంతో దుర్గంధం వస్తుందని ప్రజలు బాధపడితే ప్రతిరోజు ఉదయం నాలుగు గంటల కే లేచి ముంరిక్షాలచలలో,సందుల్లో రెత్త నెదా ర్చాన్ని తొలగించి శుభ్రం చేస్తున్న మాకు ఎంత ఇబ్బంది కలుగుతుందో ప్రజలు అర్థం చేసుకోవా లని తెలిపారు.ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నా యన్న ఉద్దేశంతోనే 15 లక్షల ఆరోగ్య బీమా ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని వెల్లడించారు. మేము చేస్తున్న న్యాయమైన సమ్మెకు ప్రజలు సహకరించాలని కోరారు. దీనికి పైసలకు ఎలాగో గ్రామాలకు సహాయం అలాగని గొప్పలు చెప్పిన ప్రభుత్వం ఇప్పుడు మమ్మల్ని ఇబ్బందులు పెట్టడంపై అగ్ర హం వ్యక్తం చేశారు.రాజ్యాంగబద్ధమైన మా డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నెరవేర్చా లని కోరారు. సమ్మె కాలంలో చాలా మంది అత్య హత్యలు చేసుకున్నారని. వారి కుటుంబాలు దిన్నాళ్లిన్నమయ్యాయని అన్నారు.మీకు న్యాయం చేస్తానని ముఖ్యమంత్రి కెసిఆర్ చెప్పిన మాటలు పిని సంచార చేసుకున్నామని తెలిపారు. నెలలు గడిచినా తీతాలు రాకపో నాన ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.కరోనా సమయంలో ప్రజలంతా ఇంట్లో ఉంటే మా ప్రాణాలను పణంగా పెట్టి ఎంత సేవ చేశామో అందరికీ తెలుసన్నారు.ఈ కార్యక్రమంలో మందల కిరణ్‌కుమార్, సుధా వైద్యిన్ తీ. పంచాయతీ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

అరవై ఏండ్లలో కాంగ్రెస్ చేసిందేమిటి?

సబ్ స్టేషన్ వద్ద బిఆర్ఎస్ నిరసన
సెస్ డైరెక్టర్ లంజపల్లి

ముస్తాబాద్,జులై 13 (యదార్థవాది): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ వద్ద బీఆర్ఎస్ మండలశాఖ ఆధ్వర్యంలో సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి ఆధ్వర్యంలో సబ్ స్టేషన్ వద్ద కాంగ్రెస్ రాష్ట్ర ఆధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఉదిత విద్యుత్ పై అనుచిత వ్యాఖ్యలు చేసి రైతులు పట్ట చిన్న చూపును నిరసిస్తూ రేవంత్ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వ్యవసాయానికి 24 గంటల ఉదిత కరెంట్‌ను రేవంత్ రెడ్డినోటినుండి వ్యాఖ్యలకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగానో నిరసన నేపథ్యంలో,అరవై ఏండ్ల పాటు కాంగ్రెస్ పాలనలో రైతులు ఎన్నో ఇబ్బందులు పడ్డారు, తెలంగాణ వచ్చిన తర్వాత రైతు సంక్షేమ విధానాలతో దేశానికే ఆదర్శంగా మారామని తెలిపారు.దేశంలో రైతుబంధు ఎక్కడా లేదని కేసీఆర్ అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని అన్నారు.ఉదిత కరెంట్‌కు ఉరి వేస్తారా? అని ప్రశ్నించారు. వ్యవసాయానికి మూడు గంటల కరెంటు మాత్రమే సరిపోతుందని అనడం రైతులను అవమా నించడమేనని వ్యాఖ్యానించారు.ఈ వ్యాఖ్యలతో రేవంత్ రెడ్డి వ్యక్తిత్వ దివాలా పడిందని తెలిపారు.రైతుల జోలికి వస్తే రేవంత్ రెడ్డి ని బొంద పెడతారని, రాష్ట్రంలో ఎక్కడా తిరుగనివ్వరని హెచ్చరించారు ఈ కార్య క్రమంలో సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి,మాజీ జెడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు సిద్దం శ్రీనివాస్, మహేశ్వర్,లక్ష్మణ్,అన్వర్,స్వామి, ఎల్లం, జానాభాయి, దేవయ్య, కోడే శ్రీనివాస్,మండల వ్యవసాయ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ కనబరిచిన డాక్టర్లకు ప్రశంసా పత్రాలు

జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ పల్లంకి కుమార్

విజయవాడ జులై 13 (యదార్థవాది) ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రులలో డాక్టర్లు రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ, కుటుంబ నియంత్రణపై అవగాహన కల్పించి కుటుంబ నియంత్రణకు అంగీకరించిన మహిళలకు కుటుంబ నియంత్రణపై అవగాహన కల్పించి కుటుంబ నియంత్రణ పద్ధ తిపై విజిత్యం చేయించడంలో లక్ష్యాన్ని సాధించిన డాక్టర్లను వేదుకగా సన్మానించడం ద్వారా వారిని మరింత ప్రోత్సహించడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ పల్లంకి కుమార్ తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి కార్యాలయంలో డాక్టర్లకు, వైద్య సిబ్బందికి ప్రశంస పత్రాలు అందించి, పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంకిత భావంతో విధులు నిర్వహించరం వల్లనే డాక్టర్లు , వైద్య సిబ్బంది ఈ ఘనత సాధించారని వారి సేవలను కొనియాడారు.ఇటీవల నియంత్రణను అనుసరించి ప్రజలకు క్యాంపు ద్వారా అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. జనాభా నియంత్రణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. పెరుగుతున్న జనాభాను అరికట్టాలంటే ప్రతి కుటుంబం బాధ్యతగా కుటుంబ నియంత్రణ పాటించాలన్నారు. జనాభా నియంత్రణలో భాగంగా డాక్టర్లు, వైద్య సిబ్బంది గ్రామీణ ప్రాంతాలలోని అర్హులైన మహిళలకు శాశ్వత పద్ధతులను, తాత్కాలిక పద్ధతులను అనుసరించి అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రశంస పత్రాలు అందుకున్న వారిలో జిల్లా ప్రోగ్రాం అధికారిణి డాక్టర్ జై. పవిత్ర, జిల్లా ప్రోగ్రాం అధికారిణి డాక్టర్ ఓ. లలిత, డాక్టర్ అనుష, డాక్టర్ సృజన, డాక్టర్ గోపాల్, డాక్టర్ నేహా, డాక్టర్ రోహిత్, డాక్టర్ నిరోషా, ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ సాయి చాంద, జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కేవరాణి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డి... దిష్టిబొమ్మను
ఉరి తీసిన రసమయి

మానకొండూరు,జులై13(యదార్థవాది) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చే ఉదిత విద్యుత్ పై జరిపిన టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ కాంగ్రెస్ రైతు వ్యతిరేక విధానాలపై టీ.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.ఆర్ ఇచ్చిన పిలుపు మేరకు గురువారం కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజక వర్గంలోని అన్ని మండల కేంద్రాల్లోని విద్యుత్ సబ్ స్టేషన్ల వద్ద రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మలను ఉరితీసి దహనం చేశారు. దీనిలో భాగంగా మానకొండూర్ నియోజకవర్గ కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ ముందు నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఎమ్మెల్యే రసమయి, టీ.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షు డు, సుడా చైర్మన్ కేటి. రామమ్మోహన్ రావు పాల్గొని రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను ఉ రి తీసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఎపిలో జనసేన-బిజెపి
ప్రత్యామ్నాయం

పురంధేశ్వరి నియామకం పార్టీ లాంగ్ విజన్‌కు నిదర్శనం
ఎంపీ జీవీఎల్ నరసింహారావు

విజయవాడ జూలై 13 (యదార్థవాది) విజయవాడ బిజెపి రాష్ట్ర పార్టీ కార్యాలయంలో రాజ్యసభ ఎంపీ జీవీఎల్ నరసింహారావు రాష్ట్ర పార్టీ నూతన మహిళా అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి నియామకం తదుపాత విజయవాడలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఎపిలో ఒక్క బిజెపి తప్ప ఏపార్టీ మహిళా అధ్యక్షురాలిని నియమించలేదని, దగ్గుబాటి పురంధేశ్వరి నియామకం మహిళా సాధికారతకు నిదర్శనమని, దీని వెనుక పార్టీ లాంగ్ విజన్ ఉందని అన్నారు.

పురంధేశ్వరి నియామకం కొంతమందికి దిమ్మతిరిగి మైండ్ బ్లాంక్ అయిందని జీవీఎల్ అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ పాలనపై వ్యతిరేక ఉంది. ప్రధాన ప్రతిపక్షమైన టిడిపి పైన కూడా ప్రజల్లో విశ్వసనీయత లేదన్నారు. అందువలన రాష్ట్రంలో రాజకీయ శూన్యత ఉంది. ఈ నేపథ్యంలో ముందస్తు ఎన్నికలు వచ్చినా సన్నద్ధం కావాలి. ఇటువంటి పరిస్థితిలో జనసేన, బిజెపి ఫ్రత్యామ్నాయం ప్రజలకు అవసరం కావాలి. గోదావరి జిల్లాల్లో పవన్ కళ్యాణ్ యాత్ర అద్భుతంగా జరుగుతుంది. వచ్చే ఎన్నికల్లో టీడీపీ కూటమికి ఏపీలో 20 పార్లమెంట్ స్థానాలు గెలిపించడమే లక్ష్యంగా పని చేయాలి. అవిధంగా ఏపిలో బలమైన శక్తిగా ఎదుగుతూ అని జీవీఎల్ నరసింహారావు వ్యాఖ్యానించారు.

రోహిత్ రావు ఇంటిపై బిఆర్ఎస్ దాడి

ఘటనపై పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన డీసీసీ బృందం

కరీంనగర్ జులై 13(యదార్థవాది) మాజీ మంత్రి కరీంనగర్ జిల్లా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులుగాయం. సత్యనారాయణ రావు ఇంటిని గురువారం బి.ఆర్.ఎస్ నాయకులు , గంగుల కమలాకర్ అనుచరులు మట్టడించరని జరిగింది. దివంగత నేత ఎం ఎస్ ఆర్ మనవడు మేనేని రోహిత్ రావు గత కొద్ది రోజులుగా కాంగ్రెస్ పార్టీ పట్టాన నియోజకవర్గ నాయకుడిగా కరీంనగర్ రాజకీయాల్లో చురుకుగా పాల్గొంటూ తనదైన శైలిలో తన రాజకీయ కార్యాచరణ కొనగస్తున్నారు. ఈ నేపథ్యంలో స్థానిక మంత్రి గంగుల కమలాకర్ మేనేని రోహిత్ రావు ల మధ్య కొద్దిరోజులుగా రాజకీయ దుమారం పెరుగుతుంది. సోషల్ మీడియా వేదికపై కూడా ఇదు వర్గాల మధ్య పొలిటికల్ వార్ జరుగుతుంది. ఇదిలా ఉండగా గంగుల కమలాకర్ అనుచరులు మోహోళ్ళి వెంకట్, పొన్నం రాజు, నేతికుంట హరీష్, కోల ప్రతాప్ అధ్వర్యంలో దాదాపు 50 మందిలో కూడిన ఒక బృందం ఉద్దేశ పూర్వకంగా మేనేని రోహిత్ రావు ఇంటిలో ఎవరూ లేని సమయంలో ఇంటిపై దాడికి పాల్పడి ఇంటి ఎదుట దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగిందని, ఈ దుశ్చర్యను కాంగ్రెస్ కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురి చేస్తూ కరుకుగా ప్రవర్తించిన కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు బిఆర్ఎస్ నాయకులపై చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడిన గంగుల కమలాకర్ అనుచరులపై, దడ్డు కొట్టుకుంటూ వచ్చి ఇంటిలో రోహిత్ రావు కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురి చేస్తూ బిఆర్ఎస్ నాయకులపై చట్టవిరుద్ధ చర్యలు తీసుకోవాలని కోరుతూ కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, దిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మేనేని రోహిత్ రావుతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పోలీస్ కమిషనర్ ని కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వినర్ మెన్న రాజ మల్లయ్య, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు అబ్దుల్ రెహమాన్, జిల్లా టీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షులు బానోతు భ్రవణ్ నాయక్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్, కొత్తపెల్లి మండల శాఖ నాయకులు పంజల స్వామి గౌడ్, కొత్తపెల్లి మండల కిసాన్ సెల్ అధ్యక్షులు సిరిపురం నాగప్రసాద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రహమత్ హుస్సేన్, కాంగ్రెస్ నాయకులు ఎస్ఎ మెనస్, సిరాజ్ హుస్సేన్, గంగుల దేవిప్, ఆమీర్, కాశీపాక శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దఅంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధిలోని నాలుగవ వార్డు సాయి నగర్ కాలనీలో వాటర్ ట్యాంక్ ఏరియాలో కాలనీ వాసులకు రోడ్ల సమస్యలు ఉన్నందున ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని గురువారం స్థానిక వార్డు కౌన్సిలర్ వడ్డేపల్లి విద్యా రెడ్డి రోడు మరమ్మతులు చేయించారు.

-అబ్దుల్లాపూర్ మెట్, జూలై 13 (యదార్థవాది)

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

గోల్నాక, జూలై 13 (యదార్థవాది) పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణకు బిఆర్ఎస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్అన్నారు. గురువారం గోల్నాక క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గంలోని 13 మంది లబ్ధిదారులకు 4, 69,500 రూపాయల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పేదల పాలిట దేవుడిలాగా అందగా నిలబడి ఉన్నారని తెలిపారు. సీఎం ఒక పక్కన ఆరోగ్య సంబంధిత సేవలు ప్రభుత్వం ద్వారా మెరుగుపరుస్తోనే, మరో పక్కన పేదలకు వైద్యానికి అయిన ఖర్చును సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందించి వారికి ఆర్థిక చేయుతనిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు సయ్యదా షాహెదా,సాయిబాబు, మసీద్ వాలా అబ్దుల్ రజాఖ్ అలీ,సుదర్శన్, గణేష్,అఫ్జల్ బేగం,వినోద్ కుమార్,మొహమ్మద్ అబ్దుల్ వహీద్,పార్వతి, కృష్ణమూర్తి, సైరా ఖాటూన్, సనా తబస్సుమ, ఉమారాణి తదితరులు ఎమ్మెల్యే చేతుల మీదుగా చెక్కులను అందుకున్నారు.

చింతలాయ పల్లెలో జగనన్న సురక్ష

జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

బనగానపల్లె, జూలై 13 (యదార్థవాది) కొలిమిగుండ్ల మండలంలోని చింతలాయ పల్లె గ్రామంలో జగనన్న సురక్ష అనే కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి డిప్యూటీ కలెక్టర్ వెంకట శివ, జిల్లా వైసీపీ పబ్లిసిటీ అధ్యక్షుడు పేరం సత్యనారాయణ రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ అంబటి గురువు రెడ్డి, గురువారం పాల్గొన్నారు. సభలో జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని, 11 రకాల సర్టిఫికెట్లను గ్రామంలోని ప్రజలకు ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ధోని ఆల్ప్రెడ్, అంబటి చంద్రశేఖర్ రెడ్డి, కోటపాడు ఈశ్వర్ రెడ్డి, కలవటాల తిమ్మారెడ్డి, గోపాల్ రెడ్డి, సర్పంచులు మొలక రాజారెడ్డి, నందిపాడు గురువు రెడ్డి, తహసిల్దార్ ధోని ఆల్ప్రెడ్, ఎర్రగుడి వెంకటేశ్వర రెడ్డి, కృష్ణారెడ్డి,బత్తుల మల్లేష్, ఇంకా తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులకు రేవంత్ క్షమాపణ చెప్పాలి

పెబ్బేరు, జూలై 13 (యదార్థవాది) : తొమ్మిదేళ్ల కాలంలో రైతులకు బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక వసతులు కల్పిస్తే జీర్ణించుకోలేని కాంగ్రెస్ రైతులకు ఉచిత విద్యుత్ అవసరం లేదని మాట్లాడడం సిగ్గుచేటని బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు.గురువారం పెబ్బేరు పట్టణంలోని సుభాష్ చంద్రబోస్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు.అనంతరం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.కాంగ్రెస్,రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడారు. రైతులకు కేవలం మూడు గంటలు మాత్రమే విద్యుత్ సరిపోద్ది అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు చేయడం విడ్డురంగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతాంగానికి పీసీసీఅధ్యక్షుడుక్షమాపణచెప్పాలనిడిమాండ్ చేశారు. కాంగ్రెస్ రైతు వ్యతిరేక పార్టీ అని వ్యవసాయం గురించి తెలియని రేవంత్ రెడ్డి ఇష్టం ఉన్నట్లు మాట్లాడుతున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రెస్వామి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గౌని బుచ్చారెడ్డి,పట్టణ అధ్యక్షుడు దిలీప్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్ చిన్న ఎల్లారెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య,కో ఆప్షన్ సభ్యులు ఎండి. ముస్తాఖ్,నాయకులు బాలరామ్,రాజశేఖర్ గౌడ్,సంబు రాము,ఇటిక్యాల శ్రీకాంత్,పాతపల్లి గోవిందు,కిట్టు,బాను కుమార్,నాగరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం లోని హుండాయ్ కంపెనీ లో నూతనంగా విడుదల అయిన ఎక్సార్ కారును ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లోని లక్ష్మి హుండాయ్ షోరూమ్ లో మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా లాంచ్ చేయడం జరిగింది. లక్ష్మీ హుండాయ్ షోరూం కంపెనీ వాళ్లు మంచి రెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

ఇబ్రహీంపట్నం, జూలై 13 (యదార్థవాది)

నర్సప్పగూడలో మైసమ్మ బోనాలు

షాద్ నగర్, జూలై 13 (యదార్థవాది) షాద్ నగర్ నియోజక వర్గంలోని నందిగామ మండల పరిధి నర్సప్పగూడ గ్రామంలో గురువారం గ్రామ సర్పంచ్ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో మూలగొండ మైసమ్మ బోనాలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. గ్రామంలోని ప్రతి ఇంటిలోని మహిళలు బోనాలు తీసుకొని ఊరేగింపుగా ఆలయానికి తరలి వెళ్లారు. పోతురాజుల ఆటపాటలతో తొట్టెల ఊరేగింపుతో గ్రామస్తులంతా ఏకమై చిన్నపెద్దఅనేతేడా లేకుండా బోనాల పండుగను ఘనంగా జరుపుకున్నారు. అమ్మవారికిబోనాలుసమర్పించి భక్తులు తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయానికి వాటర్ ట్యాంక్ విరాళం గ్రామంలోని ములగొండ మైసమ్మ ఆలయానికి నిత్యం వచ్చే భక్తులను దృష్టిలో ఉంచుకొని గ్రామ పెద్దలు అయిన టువంటి అడ్వకేట్ కొడిచర్ల శ్రీనివాస్ మాజీ ఉప సర్పంచ్ నీరటి రవీందర్ వార్డు మెంబర్ సత్యం యాదవ్ విరు ముగ్గురు కలిసి వాటర్ ట్యాంకునునిర్మించిఆలయానికివిరాళంగాఅందజేశారు.బోనాల పండుగను పురస్కరించుకొని ఆలయంలో నూతన వాటర్ ట్యాంక్ ను ఏర్పాటు చేసి భక్తులకు కానుకగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోనిఆలయాన్నిమరింత అభివృద్ధి చేయడానికి పార్టీలకు అతీతంగా దాతలు ముందుకు రావాలని వారు కోరారు. ఇక మీదట కూడా ఆలయ అభివృద్ధి కోసం తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని వారు ప్రకటించారు. దీంతో గ్రామస్తులు దాతలకు శల్వాతో ఘనంగా సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో ఉప సర్పంచ్ కట్న శేఖర్ ఎంపీటీసీ కలమ్మ విష్ణు నారాయణ బిఆర్ఎస్ నాయకులు సుదర్శన్ గౌడ్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జంగిలి కుమార్ షాద్ నగర్ ఎఎంసి డైరెక్టర్ కంద్యాసం యాదయ్య ఎంకితల నర్సింహులు గౌడ్ కురుమ సంఘం అధ్యక్షులు కట్న సురేందర్ బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు సురేందర్ నిరటి అశోక్ జగ్గా శేఖర్ బంటారం కృష్ణయ్య శ్రీధర్ ప్రవీణ్ రాజు శ్రీశైలం పాల్గొన్నారు.

బోధన్ అభివృద్ధికి 15 కోట్లు

మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మ

బోధన్, జూలై 13 (యదార్థవాది) బోధన్ పట్టణ అభివృద్ధి కి 15 కోట్ల రూపాయల నిధులు మంజూరు అయినట్లు బోధన్ మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మ తెలిపారు. గురువారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్ తో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. తెలంగాణ పట్టణ మౌలిక కల్పన ఆర్థిక అభివృద్ధి సంస్థ మంజూరు చేసిన నిధులతో పట్టణంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కమ్యూనిటీ భవనాలకు 2 కోట్లు, స్వాగత తోరణానికి 25 లక్షలు, పట్టణంలోని 38 వార్డులలో సీసీ రోడ్డులకు 3 కోట్ల 95 లక్షలు, సీసీ డ్రైన్లకు 3కోట్ల 83 లక్షలు, అంబేద్కర్ చౌరస్తాలో జుంక్షన్ ఏర్పాటు కోసం 20 లక్షల రూపాయలు, బీటీ రోడ్డుల మరమత్తుల కోసం మూడు కోట్ల 68 లక్షల రూపాయలు, పట్టణంలో మిగతా అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణ అభివృద్ధికి నిధులు కేటాయించి సహకరించిన ఎమ్మెల్సీ కవిత, మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు, ముఖ్యమంత్రి కేసీఆర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్లు మీర్ నజీర్ అలీ, పిట్ల సత్యం తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ

అనంతగిరి, జూలై 13 (యదార్థవాది) బి వి ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బుర్రా సుధారాణి పుల్లారెడ్డి సామాజిక సేవ కార్యక్రమంలో భాగంగా అనంతగిరి మండల పరిధిలోని అమీనాబాద్.సింగారం. త్రివురవరం. గ్రామంలో జడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి పేద ప్రజలకు అండగా వివిధ రంగాల్లో ఎన్నో సేవా కార్యక్రమాలను అందిస్తున్నప్పటికీ వాటిని గురించి సమాజానికి తెలియజేసే ప్రయత్నం చేయలేదన్నారు. ప్రస్తుతం విద్యా,వైద్య రంగాలలో సేవా కార్యక్రమాలు చేపట్టామని భవిష్యత్తులో వివిధ రంగాల్లో వారికి చేయూతను అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. బివిఆర్ ఫౌండేషన్ సభ్యులైన బుర్రా రాఘవరెడ్డి, నరసింహారెడ్డి, గోవిందరెడ్డి, బస్విరెడ్డి, ప్రమోద్ రెడ్డి సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు. ఎంపీపీ వెంకటేశ్వర్లు. వెంపటి వెంకటేశ్వరరావు అమీనాబాద్ గ్రామ సర్పంచ్ ముత్తినేని. కోటేశ్వరరావు మట్టపల్లి పుల్లయ్య గౌడ్ అమీనాబాద్ గ్రామ శాఖ రామినేని పూర్ణచంద్రరావు. ప్రజాప్రతినిధులు,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గొలుసు కట్టు చెరువులను రక్షించాలి

రాజేంద్రనగర్, జూలై 13 (యదార్థవాది) : సర్కిల్ పరిధిలోని గగన్ పహాడ్ నుండి శివరాం పల్లి వరకు ఉన్న గోలుసు కట్టు చెరువులు అన్ని అన్యాక్రాంతం అయ్యాయని అలాగే కిస్మత్ పూర్ నుండి అత్తాపూర్ వరకు మూసినీ కబ్జా చేస్తు డిస్మెంటల్ తో చెరువులను పూడ్చి అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని ఇరిగేషన్ రెవిన్యూ మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకు వచ్చి 2017-18 సంవత్సరంలో ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోక పోవడంతో కబ్జాదారులు రెచ్చిపోయి నిర్మాణాలు చేపట్టారని రాజేంద్రనగర్ బుద్వేల్ వాసి మాజీ కౌన్సిలర్ కోరని దయనంద్ తెలిపారు. చెరువులను పరిరక్షించి అక్రమ కట్టడాలను తొలగించాలని కోరుతూ ఇరిగేషన్ అధికారులకు రాత పూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు.అందుకు సానుకూలంగా స్పందించిన ఇరిగేషన్ అధికారులు త్వరలోనే చెరువులను సందర్శించి కబ్జా దారులపై చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగిందని దయానంద్ తెలిపారు.

వసతి గృహాలలో సమస్యల తిష్ఠ

మాజీ జడ్పీ చైర్మన్ సుహాసిని రెడ్డి

అదిలాబాద్, జూలై 13 (యదార్థవాది) జైనథ్ మండల కేంద్రంలో పలు ప్రభుత్వ పాఠశాలలను,వసతి గృహాలను సందర్శించి మధ్యాహ్నం భోజనం,పాఠశాలలో వసతుల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ,మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సుహాసిని రెడ్డి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యావ్యవస్థను నిర్వీర్యం చేస్తోందని అన్నారు.పాఠశాలలు ప్రారంభమయి నెల రోజులు గడుస్తున్నా ఇంకా పూర్తి స్థాయిలో పుస్తకాలు,దుస్తుల పంపిణీ జరగలేదని, సి ఎం మనవడు తింటున్న సన్నబియ్యం పాఠశాలలకు పంపిణీ చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నారని కానీ విద్యార్థులకు ఉడికి ఉడకని అన్నం పెడుతున్నారని మద్యాహ్న బోజన కార్మికులు సమ్మె కుదిగడంతోవిద్యార్థులు ఇంటి నుండి తెచ్చుకుని తింటున్నారని,ఇకనైనా ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని డిమాండ్ చేశారు.ఆమె వెంట నాయకులు అశోక్ రెడ్డి, అషీష్,చిలక చిన్నన్న,శివయ్య,క్రాంతి కుమార్,గన్నోజి విజయ్,సతీష్ రెడ్డి,రాము గేడం,సబ్దార్,అశాంత్,అనూప్,తదితరులు ఉన్నారు.

లాలన వృద్ధాశ్రమంలో అన్న దానం

ఆర్మూర్, జూలై 13 (యదార్థవాది) అంకాపూర్ గ్రామంలో రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ ఆధ్వర్యంలో రోటరీ మాజీ అధ్యక్షులు రాజ్ కుమార్ అగర్వాల్, కామాక్షి అగర్వాల్ లాలన వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ అగర్వాల్ గారు వారి సదుపాయాలు వసతులు తెలుసుకొని భవిష్యత్తులో తన వంతు సేవలు ఎల్లప్పుడూ అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు పట్వారీ గోపికృష్ణ, కార్యదర్శి తులసి పట్వారి కోశాధికారి లక్ష్మీనారాయణ, లాలన ఆశ్రమ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాఠంశెట్టిని.. పరామర్శించిన జ్యోతుల నెహ్రూ

కిర్లంపూడి, జూలై 13 (యదార్థవాది) : జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పాఠం శెట్టి సూర్యచంద్ర తండ్రి నారాయణ మూర్తి ఇటీవలే మరణించడంతో సూర్యచంద్ర కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ ముందుగా నారాయణ మూర్తి చిత్రపటానికి పూలమాలవేసి అంజలి ఘటించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కిర్లంపూడి మండలం తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు పాఠం శెట్టి రవి, క్లస్టర్ ఇంచార్జి పాఠం శెట్టి మురళీకృష్ణ, కుంచే తాతాజీ, కర్నాకుల పెద్దకాపు, పాఠం శెట్టి కొండరాజులు, పాఠం శెట్టి నాగేశ్వరరావు, బూరుగుపూడి ఫిషర్ మాన్ సొసైటీ చైర్మన్ మురా సత్తిబాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ఈనెల16న.. పలహారం బండి ఊరేగింపు

నల్లకుంట, జూలై 13 (యదార్థవాది) : ఆషాడ మాస బోనాల పండుగను పురస్కరించుకొని ఈ నెల 16వ తేదీ ఆదివారం అమ్మవారి పలహారం బండి ఊరేగింపును పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు నిర్వాహకుడు బిజ్జి యశ్వంత్ ఓ ప్రకటనలో తెలిపారు. సాయంత్రం తిలక్ నగర్ రైల్వే బ్రిడ్జి వద్ద నుండి ప్రారంభమయ్యే ఊరేగింపు గోల్నాక బోయబస్తీలోని శ్రీ ముత్యాల పోచమ్మ దేవాలయం వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబర్ పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్లు అమృత, దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్, పద్మా వెంకటరెడ్డి, కన్నె ఉమా రమేష్ యాదవ్, విజయ్ కుమార్ గౌడ్, నాయకులు గరిగంటి రమేష్, దూసరి శ్రీనివాస్ గౌడ్, దుర్గ ప్రసాద్ రెడ్డి,శ్యాంసుందర్‌లతో పాటు వివిధ పార్టీల నాయకులు పాల్గొంటారని ఆయన తెలిపారు.

విద్యుత్ దీపాలను వెలిగించండి

ఐక్యత వెల్ఫేర్ అసోసియేషన్

రాజేంద్రనగర్, జూలై 13 (యదార్థవాది) : శివరాంపల్లి ప్రశాంత్ కాలనీ న్యూ వీకర్ సెక్షన్ కాలనీ కృష్ణా నగర్ (ఫ్రెండ్స్ కాలనీ లలో చాలా రోజులుగా విద్యుత్ దీపాలు వెలగకపోవడంతో కాలనీల్లో అంధకారంలో నెలకొంది.చీకటిమాయంగాఉండటంకాలనీల వాసులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. అందుకోసం పాడైనా విద్యుత్ దీపాలను మారమ్మత్తు చేయటంతో పాటు కొత్త లైట్లను ఏర్పాటు చేయాలని కోరారు.అదేవిధంగాభోనాలపండుగ ఉన్నందున కాలనీల్లో ప్రత్యేకంగా పారిశుధ్య పనులను చేయించాలని అసోసియేషన్ అధ్యక్షులు పి. వెంకటేష్, ఉపాధ్యక్షులు ఆంజనేయులు, రమాకాంత్, ప్రధాన కార్యదర్శి ఆర్. రఘు రాజ్, కార్యదర్శి పి.శివకుమార్ లు సర్కిల్ ఉప కమీషనర్ జగన్ కు వివరించారు. అనంతరం వినతి పత్రాన్ని అందజేశారు. వినతి పత్రాన్ని స్వీకరించిన కమీషనర్ సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

యదార్థవాది NEWS తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్

తెలుగు రాష్ట్రాల్లో జిల్లాల వారిగా

స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా స్టాఫ్ ఫొటోగ్రాఫర్లు, జిల్లా క్రైమ్ రిపోర్టర్లు, నియోజకవర్గం ఆర్‌సీ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

సీనియర్ రిపోర్టర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును

సంప్రదించగలరు:
8500765666 / 7382765666

PRINTER, PUBLISHER, EDITOR AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, Printed at MEGHA Printers, H.No.11-52, Indira Nagar, Siddipet - 502 103.
TEL TEL No.: 02022, PUBLISHED FROM: 11-52, INDRA NAGAR, PRASHANTH NAGAR, SIDDIPET - 502 103. Phone: 8500765666 / 7382765666 E-mail: yaadharthavaadhi@gmail.com